
# జనవాహిని

## నకిలీ వీడియోలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

8లో

ప్రచురణ, తెలంగాణ, సంపుటి -08 సంచిక -40 - మంగళవారం 7-10-2023 పేజీలు -4. వెల రూ.2/-

## ఢిల్లీలో భారీ భూ ప్రకంపనలు



ఢిల్లీ:**జనవాహిని** దేశ రాజధాని తో సహా ఉత్తర భారతంలో భారీ భూ ప్రకంపనలు సంభవించాయి. సోమవారం సాయంత్రం 4:18 గంటలకు భూమి ఒక్కసారిగా కంపించిందని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మాలజీ వెల్లడించింది.నేపాల్ కేంద్రంగా రిక్టర్ స్కేలుపై 5.6 తీవ్రతతో భూకంపం సంభవించడంతో

ఉత్తర భారతంలో భూమి వణికింది.గత నాలుగు రోజుల్లో వరుసగా మూడో సారి భూమి కంపిం చింది. ఢిల్లీలో భూమి కంపించడంతో ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఇళ్లలో సామాగ్రి కిందపడిపోయిందని స్థానికులు తెలిపారు. ప్రాణ, ఆస్తి నష్టాలు జరగలేదని అధికారులు తెలిపారు.

## చిల్లర మాటలకు లొంగిపోవద్దు

### సీఎం కేసీఆర్ పాలనలో ఎటుచూసినా తాగు, సాగునీరు

సిరిసిల్ల,నవంబరు6**జనవాహిని** కాంగ్రెస్ పార్టీ చిల్లర మాటలకు లొంగిపోతే ఆగమైపోతామని మంత్రి కేటీఆర్ అన్నారు. ఎన్నికలు రాగానే ఆగం కావొద్దని, ప్రజలు ఒక్కసారి ఆలోచించారని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. సిరిసిల్లలోని



తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ టెక్ సెల్‌వింగ్‌ను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈసందర్భంగా పలువురు నేతలు

మిగతా 2లో

## బిసి అధ్యక్షుడిని తొలగించి..

# బిసి సిఎం నినాదమా

- బిజెపిలో చిత్తశుద్ధి ఉంటే బండిని ఎందుకు తొలగించారు
- రాష్ట్రానికి వచ్చేముందు ప్రధాని మోడీ సమాధానం చెప్పాలి
- బిసి కులగణనపై ఎందుకు వెనకడుగు వేస్తున్నారు
- మీడియా సమావేశంలో నిలదీసిన ఎమ్మెల్సీ కవితి

- మిగతా 2లో పేజిలో

నిజామాబాద్,నవంబర్6 **జనవాహిని**

రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడుగా ఉన్న ఒక బీసీ వ్యక్తి బండి సంజయ్ ని ఎందుకు తొలగించారో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణకు వచ్చే ముందు సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. పార్టీ అధ్యక్షుడిగా బీసీని తొలగించి, ఇప్పుడు బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని చెబితే ప్రజలు నమ్ముతారా అని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చేది లేదని తెలిసి బీసీకి సీఎం పదవి అని చెప్పడమంటే బీసీలను రాజకీయంగా మభ్యపెట్టడమే అన్నారు. నిజామాబాద్ పార్టీ ఆఫీసులో కవిత సోమవారం మీడియాతో



మాట్లాడారు. నిజామాబాద్ అర్బన్ లో మరొకసారి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గణెళిష్ గుప్త భారీ మెజారిటీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, సీనియర్ నేత పొన్నాల లక్షయ్య, కాసాని

## సిపిఐతో కాంగ్రెస్

# పొత్తు ఖరారు

- నేరుగా సిపిఐతో రేవంత్ చర్చలు
- కొత్తగూడెం సీటుకు ఒప్పకున్న సిపిఐ
- కలసి పోరాడుతామని ఇరు పార్టీల నేతల ప్రకటన
- సిపిఎంతో కూడా చర్చిస్తానన్న రేవంత్ రెడ్డి



హైదరాబాద్,నవంబర్6 **జనవాహిని**


తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా దూసుకెళు_న్న కాంగ్రెస్ సిపిఐతో ఎట్టకేలకు పొత్తు కుదుర్చుకుంది. నిన్న మొన్నటి వరకూ సీపీఐ, సీపీఎం పార్టీలు కాంగ్రెస్‌తో కటీఫ్ అయ్యి.. ఒంటరిగా బరిలోకి దిగుతామని ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే.. కొన్ని నియోజకవర్గాల్లో కమ్యునిస్టుల ప్రభావితం చేస్తారని విశ్వసించిన కాంగ్రెస్ హైకమాండ్ మరోసారి.. సీపీఐతో సోమవారం నాడు చర్చలు జరిపింది. స్వయంగా టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సీపీఐ ఆఫీసుకు వెళ్లి.. కీలక నేతలు

మిగతా 2లో

## గాజాపై నిప్పుల వర్షం..

2లో

ఇజ్రాయెల్ దాడుల్లో 10 వేల పాలస్తీనియన్ల మృత్యువాత



## వారిద్దరూ జిత్తులమారినక్కలు

- బీఆర్ఎస్ అభ్యర్థుల ఓటమికి వారే కారణం
- మంత్రి పువ్వాడ సంచలన వ్యాఖ్యలు



2లో



## ప్రధాన సమాచార కమిషన్‌గా హీరాలాల్ సమారియా

### రాష్ట్రపతి సమక్షంలో సమారియా ప్రమాణం స్వీకారం

న్యూఢిల్లీ,నవంబర్6**జనవాహిని** కేంద్ర సమాచార కమిషన్‌కు కొత్త ప్రధాన కమిషనర్‌గా హీరాలాల్ సమారియా బాధ్యతలు స్వీకరించారు. వైకే సిన్హా పదవీ కాలం అక్టోబర్ 3తో ముగియడంతో ఈ సీటులో ఖాళీ ఏర్పడింది. రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సమక్షంలో సమారియా ప్రమాణం స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దేశంలో ప్రధాన సమాచార కమిషనర్‌గా దళితులు బాధ్యతలు స్వీకరించడం ఇదే మొదటిసారి. ఈ



మిగతా 2లో

అరుదైన ఘనతను సాధించారు హీరాలాల్ సమారియా. ఈయన ప్రధాన సమాచార కమిషనర్‌గా నియమితులైన తర్వాత, ఎనిమిది సమాచార కమిషనర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రస్తుతం ఇందులో ఇద్దరు సమాచార కమిషనర్లు ఉన్నారు.పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను అక్టోబరు 30న సుప్రీంకోర్టు ఆదేశించడంతో

## ఆదుకుంటామని.. దత్తత తీసుకుంటామన్నా

# రాత మారలే

- కృష్ణ,తుగభద్రలు ఉన్నా నీటి గోస తప్పలదే
- పాలమూరును సర్వనాశనం చేసిన నాటి పాలకులు
- సర్వనాశనం కావడానికి కాంగ్రెస్ కారణం
- కరివేన రిజర్వాయర్‌తో దేవరకద్రకు ప్రాణం
- దేవరకద్ర సభలో సిఎం కెసిఆర్ వెల్లడి
- ఉద్యమాన్ని మలినం పట్టించే ప్రయత్నం చేశారు
- నడిగడ్డను ఆగం పట్టించిదెవరో అందరికీ తెలుసు
- ఆనాటి చరిత్ర..నేటి చరిత్రా మీ కళ్లముందే
- ఎవరి వల్ల తెలంగాణకు న్యాయం జరిగిందో చూడాలి
- గద్వాల సభలో సిఎం కెసిఆర్ పిలుపు

మహబూబ్‌నగర్ ,నవంబర్6 **జనవాహిని**

కృష్ణా, తుంగభద్ర నదులు ఒరుసుకుంటూ పారే ఈ పాలమూరు జిల్లాను సర్వనాశనం చేసిందే కాంగ్రెస్ పార్టీ అని ముఖ్యమంత్రి కేసీఆర్ ధ్వజమెత్తారు.అద్భుతమైన జిల్లాను సమైక్య రాష్ట్రంలో ఘోరమైన గతి పట్టించారన్నారు. ఆనాడు ఉన్న సీఎంలు కూడా జిల్లాను దత్తత తీసుకున్నామని చెప్పి



గోస ఎవడైనా చూసిండా..? అన్నది ఆలోచించాలని కేసీఆర్ సూచించారు.కృష్ణా, తుంగభద్ర నదులు ఒరుసుకుంటూ పారే జిల్లాలో గంజి కేంద్రాలు పెట్టించే గతి పట్టించింది ఏ పార్టీనో ఆలోచించాలి.

పునాది రాళ్లు వేశారు తప్ప.. కసికెడు నీళ్లు తెచ్చివ్వలేదు. పంటటలు ఎండిపోయి వలవల ఏడ్సి, బొంబాయి బతకపోయి చాలా వలసలు పోయి, చాలా బాధలు అనుభవించిన జిల్లా పాలమూరు. దేవరకద్ర నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. పాలమూరు జిల్లా ఒకప్పుడు పాలుగారిన జిల్లా. అలాంటి పాలమూరు జిల్లాను ఏ పార్టీ పట్టించుకున్నది..? మన

మహబూబ్‌నగర్ జిల్లా 50 ఏండ్ల పాటు చాలా కరువు అనుభవించింది. దానికి కారణం కాంగ్రెస్ పార్టీ. ఉన్న తెలంగాణను ఊడగొట్టి ఆంధ్రప్రదేశ్‌లో కలిసి మన ప్రాజెక్టులను సమైక్య పాలకులు రద్దు చేశారు. ఒకటే ఒక్క ప్రాజెక్టు అడగలేదు నాటి కాంగ్రెస్ నాయకులు. బచవాత్ ట్రిబ్యునల్ 1974లో నది నీళ్ల పంపకం చేస్తే ఏ మంత్రి, ఎమ్మెల్యే అడగలేదు.

- మిగతా 2లో పేజిలో

## ప్రజల దగ్గర ఉండే ఒక

# వజ్రాయుధమే ఓటు

- ఓటర్లు పరిణితితో ఓటేస్తే ప్రజాస్వామ్యం గెలుస్తుంది
- సరిగ్గా వాడితే మంచి భవిష్యత్ ఉంటుంది
- దేవరకద్ర ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్



మహబూబ్‌నగర్,నవంబర్6 **జనవాహిని**

ప్రజల దగ్గర ఉండే ఒక వజ్రాయుధమే ఓటు అని.. రాబోయే ఐదేళ్ల మన భవిష్యత్‌ను నిర్ణయిస్తుందని బీఆర్?ఎస్? అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. ఆషామాషీగా, అలవోకగా ఓటు వేయకుండా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్యంలో ఆశించిన పరిణితి భారతదేశంలో రావడం లేదని.. పరిణితి వచ్చిన దేశాలు గొప్పగా దూసుకుపోతున్నాయని వివరించారు. రాజకీయ పార్టీల నడవడిక, విధానం, ప్రజల గురించి ఆలోచించే సరళి, అధికారం అప్పగిస్తే ఏ విధంగా పరిపాలన చేస్తారని ప్రజలు చూడాల్సిన అవసరం ఉందన్నారు. ఓటర్లు పరిణితితో ఓటేస్తే ప్రజాస్వామ్యం గెలుస్తుంది సరిగ్గా వాడితే మంచి భవిష్యత్ ఉంటుంది ఈ క్రమంలోనే పాలమూరు జిల్లా..

ఓమిగతా 2లో

# ఆదుకుంటామని..దత్తత తీసుకుంటామన్నా రాత మారలే

(మొదటి పేజి (తరువాయి)

పాలమూరుకు నీళ్లు ఎన్ని కేటాయిస్తున్నారని

మాకు వికారం అనిపిస్తుంది అని చెప్పి బచావత్ ట్రిబ్యునలే.. 17 టీఎంసీల సామర్థ్యం గల జూరాల ప్రాజెక్టు మంజూరు చేశారు. దాన్ని కట్టలేదు. మన తెలంగాణ బిడ్డ అంజయ్య ముఖ్యమంత్రి అయ్యాకు శంకుస్థాపన చేస్తే ఆ ప్రాజెక్టు ముందరపడ్డది. అయినా నీళ్లు రాలేదు. కర్ణాటకకు చెల్లించాల్సిన డబ్బు చెల్లించకుండా దుర్మార్గం చేసి, 2001లో గులాబీ జెండా ఎగిరేదాకా కర్ణాటకు నష్టపరిహారం చెల్లించలేదు.. ఇక్కడ రైతాంగానికి నీళ్లు ఇవ్వలేదు. ఇది చరిత్ర నేను చెప్పేది సత్యం అని కేసీఆర్ పేర్కొన్నారు. ఇంత అన్యాయం చేసిన పార్టీ కాంగ్రెస్. పాలమూర ఎను సర్వనాశనం చేసిన పార్టీ కాంగ్రెస్సే. మీ పెద్దలను అడిగినా ఇదే విషయం చెబుతారు. నేను చెప్పింది నిజమైతే ఆల వెంకటేశ్వర్ రెడ్డిని 50 వేల మెజార్టీతో గెలిపించాలి. నిజం కాకపోతే మమ్మల్ని ఓడించండి. 2004లో పొత్తు పెట్టుకుని మళ్లీ మోసం చేసింది. వైఎస్ మాటలు విని మన పార్టీని మోసం చేసింది కాంగ్రెస్. ఎమ్మెల్యేలను కొనే ప్రయత్నం చేశారు. కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో అని మొండిపట్టుదలతో పోతే, 14 ఏండ్ల పోరాటం తర్వాత చివరకు దీక్ష పడితే దిగివచ్చి తెలంగాణ ప్రకటన చేశారు. మళ్లీ వెనక్కి వెళ్లారు. వందల మంది పిల్లల ప్రాణాలను బలిగొన్న తర్వాత, ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడితే తప్పనిసరిస్థితుల్లో గతిలేక తెలంగాణను ఇచ్చింది కాంగ్రెస్ అని కేసీఆర్ తెలిపారు.కరివెన రిజర్వాయర్ పనులు పూర్తి కావొచ్చాయని.. అందుబాటులోకి వస్తే దేవరకద్ర నియోజకవర్గంలో మొత్తం 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందుత ఁందని సీఎం కేసీఆర్ అన్నారు. దేవరకద్రలో జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవరకద్ర బీఆర్ఎస్ అభ్యర్థి ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. 'తెలంగాణ వచ్చిన తర్వాత ఏం జరిగిందో మీ కండ్ల ముందే ఉన్నది. పెండింగ్ ప్రాజెక్టులన్నింటి మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డి, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి అందరూ కలిసి నెట్టంపాడు, బీమా, కల్వకుర్తి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసుకొని నీళ్లు తెచ్చుకున్నాం. మీదగ్గర కూడా కోయిల్‌సాగర్ లిఫ్ట్ మొదలుపెట్టినా పెండింగ్‌లో ఉండే. వెంకటేశ్వర్‌రెడ్డి పట్టుపట్టి పనులు పూర్తి చేయించి నీళ్లు వచ్చేలా ప్రయత్నం చేశారు. నిన్నగాక మీ కండ్ల ముందనే పాలమూరులో స్విచ్ఛాన్ ఆన్ చేశాను. పాలమూరు-రంగారెడ్డి పథకం అడ్డంకులన్నీ తొలగిపోతున్నాయి. త్వరలోనే నీళ్లన్నీ రాబోతున్నాయి' అని తెలిపారు. మీ నియోజకవర్గంలోనే కరివెన రిజర్వాయర్. ఈ రిజర్వాయర్ ఎక్కడ పెట్టాలని నేను వెంకట ేశ్వర్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి కలిసి చెట్లు, గుట్లన్నీ స్వయంగా తిరిగాం. తక్కువ నష్టంతో ఎక్కువ నీళ్లు రావాలి.. గుట్టల వద్ద రిజర్వాయర్ ఉండాలని స్వయంగా పరిశీలన చేశాను. ఆ తర్వాత కరివెన రిజర్వాయర్‌ను కట్టుకున్నాం. రిజర్వాయర్ పనులు త్వరలోనే పూర్తి కాబోతు న్నాయి.

కొద్ది నెలల్లోనే నీళ్ల రాబోతున్నయ్. ఒకసారి కంప్లీట్ అయితే దేవరకద్ర నియో జకవర్గంలో 60వే-70 వేలకు నీరందుతుంది. వెంకటేశ్వర్‌ె ంఢ్డి సాధించిన 99వేలు కాకుండా.. మరో 60వేలు దాటితే 1.50లక్షల ఎకరాలకు దేవరకద్ర నియోజకవ ర్గానికి నీళ్లు అందుతయ్. ఈ రకంగా పని జరిగింది. మీ కండ్ల ముందున్నది. విషయాల న్నీ మీకు తెలుసు. మనం కొత్త మేనిఫెస్టోను విడుదల చేశాం. పెన్షన్, రైతుబంధు ఎంత పెంచుతాం.. సన్నబియ్యం ఎలా ఇస్తామనేది మీ కండ్ల ముందున్నది. వెంకటేశ్వర్‌రెడ్డి గట్టి మనిషి. ఆయన ఎప్పుడూ వ్యక్తిగత పనులు అడుగలేదు. ఎప్పుడు అడిగినా చెక్‌డ్యామ్‌లు, కాలువలు, డబుల్ బెడ్రూం, గృహలక్ష్మి ఇండ్ల గురించి అడిగారు తప్పా.. మరేం అడుగలేదు. ఆయన కోరిన కోర్కెలను గవర్నమెంట్ మళ్లీ వచ్చాక నెరవేర్చే బాధ్యత నాది' అని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు.చెక్ డ్యాం వెంకటేశ్వర్ రెడ్డి అని పేరు పెట్టాలి. పట్టుబడ్డి 30 చెక్ డ్యాంలు మంజూరు చేయించి లక్ష ఎకరాల్లో వరి పంట పండించాడు. మంచి నాయకుడు. ఐదు గంటలు వేచి ఉన్నారంటనే ఆయన విజయం ఖాయమైందని మనవి చేస్తున్నాను. ఇందులో ఎలాంటి అనుమానం లేదు. హెలీకాప్టర్ చెడిపోవడం మూలానా లేట్ అయింది. ప్రజాస్వామ్యంలో మన ఆశించిన పరిణితి రావడంలేదు. ఆదేశాలు గొప్పగా దూసుకుపోత ఁన్నాయి. ఎలక్షన్లు వస్తుంటాయి పోతాంటయ్.

ఎన్నికలు రాగానే పార్టీ తరపులన వ్యక్తులు నిలబడుగారు. తప్పకుండా అభ్యర్థి మంచిచెడు చూడాలి. గుణగణాలు పరిశీలిం చాలి. అంతకంటే ముంఖ్యంగా పార్టీ నడవడిక, విధానం, ప్రజల గురించి ఆలోచన సరళి ఏంది..? అధికారం అప్పజెప్తే ఏ పంపిరపాలన చేస్తరో అనే చరిత్రను చూడాలి. ప్రజల దగ్గర ఉండే ఒక వజ్రాయుధం ఓటు. ఐదేండ్ల భవిష త్‌ను నిర్ణయిస్తుంది. ఆషామాషీగా అలవోకగా ఓటు వేయొద్దు. ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. ఎవరి ద్వారా మేలు జరుగుతదో ఆలోచించాలి. అందుకోమే మీ విచక్షణ ఉపయోగించండి.. గ్రామాల్లో చర్చ పెట్టండి ఏది నిజమో ఆలోచించి ఓటు వేయండి' అంటూ సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు.

## చిల్లర మాటలకు లొంగిపోవద్దు : మంత్రి కేటీఆర్

(మొదటి పేజి (తరువాయి)

మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. గులాబీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ సిఎం పాలనలో ఎటూ చూసినా సాగునీరు, తాగురు సమృద్ధిగా కరెంటు, సుభిక్షంగా పంటలు పండుతున్నాయని, కడుపునిండా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఈ తొమ్మిదిన్నరేండ్లలో సీఎం కేసీఆర్ ఒక్కసారి కూడా కులాల పేరుతో కుంపట్లు పెట్టలేదని, మతాల పేరుతో మంటలు పెట్టలేదని చెప్పారు. ప్రాంతం పేరుతో పంచాయతీలు పెట్టే ప్రయత్నం చేయలేదని తెలిపారు. అభివృద్ధే కులంగా, సంక్షేమమే మతంగా పరిపాలన సాగించారని వెల్లడించారు. అలాంటి నాయకుడిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చెప్పారు. బీఆర్ఎస్‌ను ఓడించేందుకు చాలా మంది చాలా ప్రయత్నాలు, ప్రయోగాలు చేస్తున్నారని విమర్శించారు

మన బతుకులు బాగుచేసిన, తాగు నీరు, సాగునీరు ఇచ్చి మన కండ్లముందే వ్యవసాయాన్ని బాగుచేసిన కేసీఆర్ గురించి తప్ప మరొకరి గురించి ఆలోచించాల్సి అవసరం లేదన్నారు. కష్టపడి తెచ్చుకున్న తెలంగాణను కాంగ్రెస్, బీజేపీ చేతిలో పెడితే ఆగమైతదని చెప్పారు. ఈ ఎన్నిల్లో సిరిసిల్ల నుంచి మొదలయ్యే జైత్రయాత్రతో రాష్ట్రంలో బీఆర్ఎస్ సెంచరీ దాటాలని, కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావాలన్నారు. సిరిసిల్ల జిల్లాలోని నాలుగు జిల్లాలో మళ్లీ గులాబీ జెండా ఎగరాలని చెప్పారు. కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమన్నారు. ఏది మంచి, ఏది చెడో సిరిసిల్ల ప్రజలకు తెలుసని మంత్రి కేటీఆర్ అన్నారు.

## ప్రధాన సమాచార కమిషన్‌గా హీరాలాల్ సమారియా

రిక్రూట్‌మెంట్ ప్రక్రియ వేగవంతమైంది. రాజస్థాన్‌లోని భరత్‌పూర్ జిల్లాకు చెందిన సమారియా 1985 బ్యాచ్ ఐఏఎస్ అధికారిగా ఎంపికయ్యారు ఇది జరగకపోతే సమాచార హక్కు చట్టం తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని తెలిపింది సుప్రీం కోర్టు ధర్మాసనం. దీనికి సంబంధించిన తీర్పును ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, జస్టిస్ జెబి పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం వెలువరించింది. దీంతో అన్ని రాష్ట్రాల నుండి దాఖలైన పోస్టులు, రాష్ట్ర సమాచార కమిషన్ పరిధిలోని ఖాళీలు, అక్కడ పెండింగ్‌లో ఉన్న మొత్తం కేసులతో పాటూ వివిధ అంశాలపై సమాచారాన్ని సేకరించాలని డిఓపిటిని ఆదేశించింది.

## గాజాపై నిప్పుల వర్షం..

ఇజ్రాయెల్ దాడుల్లో 10 వేల పాలస్తీనియన్ల మృత్యువాత

ఇజ్రాయెల్ సైన్యం, హమాస్ మిలిటెంట్ల మధ్య యుద్ధం గత నెల రోజులుగా కొనసాగుతూనే ఉంది. రెండు వర్గాల మధ్య భీకర పోరు రోజురోజుకీ తీవ్ర స్థాయికి చేరుతుంది.హమాస్ నెట్‌వర్క్‌ను మట్టుబెట్టడమే లక్ష్యంగా గాజా పట్టీపై ఇజ్రాయెల్ సాగిస్తున్న యుద్ధం అమాయక ప్రజల ప్రాణాలు బలి తీసుకుంటోంది. గాజాపై ఇజ్రాయెల్ సైన్యం జరిపిన వైమానిక, బాంబు దాడుల్లో ఇప్పటివరకు మరణించిన పాలస్తీనియన్ల సంఖ్య తాజాగా 10 వేలకు చేరుకుంది.గాజాపై ఇజ్రాయెల్ మరణహోమంలో 10,022 మంది పాలస్తీనా ప్రజలు ప్రాణాలు కోల్పోయినట్లు గాజా వైద్యారోగ్యశాఖ సోమవారం ప్రకటించింది. వీరిలో 4,104మంది చిన్నారులు ఉన్నట్లు వెల్లడించింది. అత్యధిక మంది ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో మృతిచెందినట్లు తెలిపింది. అయితే హమాస్ మిలిటెంట్లు ప్రయోగించిన 500కుపైగా రాకెట్లు గాజాపై ల్యాండ్ అయ్యాయని ఇజ్రాయెల్ ఆరోపిస్తోంది. మరోవైపు హమాస్ మిలిటెంట్ల దాడుల్లో 1,400 మంది ఇజ్రాయెల్ దేశస్తులు మరణించారు. ఇక గాజా నగరాన్ని చుట్టుముట్టిన ఇజ్రాయెల్ దళాలు దానిని రెండుగా విభజించినట్లు ప్రకటించాయి. ఇది ఈ యుద్ధంలో చాలా ముఖ్యమైన దశ అని, తాము మరింత కీలకంగా దాడులు చేయబోతున్నామని పేర్కొంది. ఇదిలా ఉండగా గాజాలోని సాధారణ పాలస్తీనియన్లు తలదాంచుకుంటున్న శరణార్థి శిబిరాలు ఇజ్రాయెల్ వైమానిక దాడులతో దద్దరిల్లుతున్నాయి. సెంట్రల్ గాజాలో శనివారం అర్ధరాత్రి నుంచి కనీసం మూడు శరణార్థి శిబిరాలపై జరిగిన బాంబు దాడుల్లో 73 మంది సామాన్య ప్రజలు మృత్యువాత పడడం ఆందోళనకు గురిచేస్తోంది. హమాస్‌తో సంబంధం లేని పాలస్తీనియన్లపై ఇజ్రాయెల్ సైన్యం దాడులు చేస్తుండడాన్ని అరబ్ దేశాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి.

## సిపిఐతో కాంగ్రెస్ పొత్తు ఖరారు

(మొదటి పేజి (తరువాయి)

కూనంనేని సాంబ శివరావు, చాడ వెంకటరెడ్డిలతో చర్చలు జరిపారు. సుమారు గంటపైగా జరిపిన ఈ చర్చలతో కాంగ్రెస్‌తో పొత్తుపై సీపీఐ ఓకే అన్నది. సుదీర్ఘ చర్చల అనంతరం పొత్తులో భాగంగా సీపీఐకి కొత్తగూడెంతో పాటు.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రెండు ఎమ్మెల్సీ సీట్లు ఇచ్చేందుకు అధిష్టానం అంగీకారం తెలిపింది.ఈ చర్చల అనంతరం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. సీపీఐతో కాంగ్రెస్ పార్టీ చర్చలు సఫలం అయ్యాయి. ంఎఅఅ ఆదేశాలతో చర్చలు జరిపామని.. చివరికి ఒప్పందానికి వచ్చామన్నారు. తమతో కలిసి నడవడానికి సీపీఐ సిద్ధమైందన్నారు. కొత్తగూడెం నుంచి సీపీఐ పోటీచేస్తుందని.. నియోజకవర్గంలోని కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు సీపీఐ అభ్యర్థి గెలుపు కోసం పనిచేయాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. అధిష్టానం ఓకే అన్నది కానీ.. నియోజకవర్గంలో నేతలు, కార్యకర్తలు ఎలా రియాక్ట్ అవుతారన్నదానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ చర్చల అనంతరం సీపీఐ ప్రధాన కార్యదర్శి నారాయణ మీడియాతో మాట్లాడారు. 'నెల క్రితం నిచ్చితార్థం అయింది. ఇప్పుడు పెళ్లి ముహూర్తం కుదిరింది. కేసీఆర్ చేతిలో నుంచి తెలంగాణని విముక్తి చేయడం మా లక్ష్యం. ఛత్తీస్ ఘడ్ లో కాంగ్రెస్ పాలన బాగుంది. రాజకీయాలకు మతాన్ని జోడిస్తున్నారు. బీజేపీ, బీఆర్ఎస్, మజ్లీస్ మూడు ఒక్కటే. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య బంధం ఉంది కాబట్టే కవితని అరెస్ట్ చేయడం మానేశారు. బండి సంజయ్‌కు బండి కట్టి ఇంటికి పంపారు. కేసీఆర్ నియంతృత్వ పోకడకి వ్యతిరేకంగా పోరాడాలి. దేశాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఉంది. ఫామ్ హౌజ్ పాలనకి వ్యతిరేకంగా పోరాడాలని నారాయణ చెప్పుకొచ్చారు.సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. కాంగ్రెస్‌తో సీపీఐ పొత్తు అనివార్యం అయిందన్నారు. 'కాంగ్రెస్ అధికారం లోకి రావడానికి సానుకూల పవనాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ అనుకూల వాతావరణంను చూసి ఇతర పార్టీలు ఆర్టిఫీషియల్‌గా నడుచుకుంటున్నాయి. మునుగోడులో కూడా మేము బీజేపీని ఓడించడానికి పొత్తు పెట్టుకున్నాం. ప్రశ్నించే గొంతుక అసెంబ్లీలో ఉండాలి. తెలంగాణ ప్రజలు ఊపిరి పీల్చుకునే పరిస్తితి లేదు. తమ బాధలు చెప్పుకునే పరిస్తితి తెలంగాణలో లేదు. ప్రశ్నించే గొంతుకులను బీఆర్ఎస్ ప్రభుత్వం నొక్కేసింది. కేంద్రంలో నిరంకుశ పాలన ఉంటే అదే స్థాయిలో బీఆర్ఎస్ ఇక్కడ ఉంది. సీపీఎంతో కూడా ఏదో ఒక అవగాహన వస్తుందని అనుకుంటున్నాం. భవిష్యత్‌లో ఈ స్నేహం ఇలానే కొనసాగాలని అనుకుంటున్నాం. తప్పనిసరి పరిస్థితుల్లో కాంగ్రెస్‌తో కలిసి వెళ్తున్నాం. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది' అని కూనంనేని చెప్పుకొచ్చారు. త్వరలోనే సీపీఎం నేతలతోనూ కాంగ్రెస్ హైకమాండ్, రేవంత్ రెడ్డి చర్చలు జరిపే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే ఇప్పటికే 17 మంది అభ్యర్థులను, మేనిఫెస్టోను కూడా ప్రకటించిన పరిస్థితుల్లో కాంగ్రెస్ జరిపే చర్చలు ఏ మాత్రం వర్కవుట్ అవుతాయన్నది ప్రశ్నార్థకంగా మారింది.

## ఏలూరులో ఫేక్ సర్టిఫికెట్ల దందా

### - ముఠా ఆట కట్టించిన పోలీసులు

ఏలూరు,నవంబరునవంబరు6: మంచి అవకాశం మించిన దొరకదు త్వరపడండి.. అంటూ వ్యాపార సముదాయాలు పండుగలకు తెగ ఆఫర్లు ప్రకటించేస్తుంటారు. అయితే ఇక్కడ పబ్లిక్ గా ఎలాంటి అడ్వర్టైజ్మెంట్ మాత్రం లేదు కానీ.. మీకు ఏ సర్టిఫికెట్ కావాలన్నా ఆక్కడ దొరుకుతుంది. మార్కెట్లో పల్లీలు అమ్మినంత ఈజీగా ఫేక్ సర్టిఫికెట్లు అమ్మేస్తున్నారు ఓ ముఠా. ఏదో లో అన్నట్టుగా జీఎం కావాలా.. ఏజీఎం కావాలా.. టోపీ పెట్టుకునే ఉద్యోగం కావాలా.. అంటూ నిరుద్యోగులను బురిడీ కొట్టించిన సన్నివేశం మీకు గుర్తు ఉండే ఉంటుంది. సేమ్ టు సేమ్ ఇక్కడ కూడా అలానే పరిస్థితి ఉంది. కేజీ నుంచి పీజీ వరకు మీకు నచ్చిన కాలేజీలో మీరు చదివినట్లుగా మీకు సర్టిఫికెట్లు ఇచ్చేస్తారు. ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాల్లో వీరు ఇచ్చిన ఫేక్ సర్టిఫికెట్లు చలామణిలో ఉన్నాయి. అయితే అలాంటి ఫేక్ సర్టిఫికెట్లు తయారు చేస్తున్న ముఠా ఆట కట్టించారు ఏలూరు పోలీసులు.. చింతలపూడి కేంద్రంగా జరుగుతున్న ముఠా గుట్టు రట్టు చేశారు. ఏలూరు కు చెందిన దినేష్ కంప్యూటర్ పరిజ్ఞానంలో ఎంతో అనుభవం ఉంది. చింతలపూడి కి చెందిన సోంబాబు తన పరిసర ప్రాంతాల్లోని విద్యార్థులను ఏలూరులోని కొన్ని కాలేజీలకు క్యాంపెయిన్లో బాగంగా కొత్తగా కాలేజీల్లో చేరాలనుకునే విద్యార్థులను జాయిన్ చేస్తుంటాడు. ఈ క్రమంలోనే దినేష్ కు సోంబాబుకు పరిచయం ఏర్పడింది. అయితే ఈ విద్యార్హత లేకుండా నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందాలనే వారి వీక్నెస్సు వీరు క్యాష్ చేసుకున్నారు. ఈ క్రమంలోనే చెన్నైలో ప్రింటర్లు, లాప్టాప్, సర్టిఫికెట్ల తయారీకి కావలసిన పేపర్లు, హెూలోగ్రామ్స్, రబ్బర్ స్టాంపులు సమకూర్చుకున్నారు. ఎవరికి ఏ కాలేజీలో చదివినట్లుగా కావాలో ఆ కాలేజీ పేరుతో లోగోలను సిద్ధం చేసి ఫేక్ సర్టిఫికెట్లను తయారు చేయడం ప్రారంభించారు. ఒక్కొక్క సర్టిఫికెట్ కు ఒక్కో రేటు ఫిక్స్ ఫిక్స్ చేసి అమ్మకాలు ప్రారంభించారు. విద్యార్హతను బట్టి రూ. 10 వేల నుండి రూ.1.50 లక్షల వరకు సర్టిఫికెట్‌లను అమ్ముతున్నారు. టెన్త్ క్లాస్ నుంచి పీజీ వరకు ఏ సర్టిఫికెట్ కావాలన్నా వారి దగ్గర లభిస్తుంది. ఆర్థిక లావాదేవీలు ఆన్‌లైన్ ద్వారా తయారు చేస్తూ.. పోస్టు ద్వారా సర్టిఫికెట్లు కావాలనుకున్న వారికి పంపిస్తున్నారు. ఇటీవల ఏలూరుకు చెందిన ఓ కళాశాల పేరుతో వారు విక్రయించిన ఫేక్ సర్టిఫికెట్ వెలుగులోకి వచ్చింది. దాంతో ఆ కాలేజీ యాజమాన్యం నిందితులను పట్టుకునేందుకు తమకు సర్టిఫికెట్ కావాలంటూ చింతలపూడికి చెందిన సోంబాబును సంప్రదించారు.

అయితే వారికి కావలసిన సర్టిఫికెట్ కోసం వారిని చింతలపూడికి రమ్మని సోంబాబు తెలిపాడు. చింతలపూడి వెళ్లిన కాలేజీ యాజమాన్యం సభ్యులు సోంబాబుతో ఫోన్లో మాట్లాడి అతడు ఎక్కడున్నాడనే వివరాలు తెలుసుకున్నారు. అనంతరం నకిలీ సర్టిఫికెట్ల వ్యవహారాన్ని మొత్తం చింతలపూడి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో సోంబాబుని అదుపులోకి తీసుకున్న పోలీసులకు విచారించారు. విచారణలో సోంబాబు దినేష్ పేరు బయట పెట్టడంతో పోలీసులు ఏలూరులో దినేష్ ఇంటిపై తనిఖీలు నిర్వహించి లాప్టాప్, ప్రింటర్, వివిధ కాలేజీల లోగోలుతో ఉన్న నకిలీ సర్టిఫికెట్లు, హెూలోగ్రామ్స రబ్బర్ స్టాంపులు, రెండు పెన్ డ్రైవ్లు, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

వీరి సెల్ఫోన్లో డేటా ఆధారంగా నకిలీ సర్టిఫికెట్లు ఎవరెవరికి అమ్మారో వారి వివరాలు తీసుకుని వాటిని స్వాధీనం చేసుకుంటామని, అలాగే నకిలీ సర్టిఫికెట్లు పొందిన వారిపై చట్టపరమైన చర్యలు చేపడతామని పోలీసులు తెలిపారు. ఇద్దరు నిందితులు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటివరకు 50కి పైగా నకిలీ సర్టిఫికెట్ అమ్మినట్లు పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తేలింది. నిందితులను అరెస్టు చేసిన పోలీసులు వారిని కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించారు.

## బిసి అధ్యక్షుడిని తొలగించి. బిసి సిఎం నినాదమా

జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎమ్మెల్యేలు గణెలిష్ గుప్తా, ఏ జీవన్ రెడ్డిలతో కలిసి కవిత మీడియాతో మాట్లాడారు.గత ఎన్నికల్లో బీజేపీ 105 స్థానాల్లో డిపాజిట్లు కోల్పోగా, ఈసారి అన్నిచోట్ల డిపాజిట్లు కోల్పోతుందన్నారు. బీసీ సీఎం నినాదం కేవలం ఒక రాజకీయ నినాదం, శుష్క నినాదం, శూన్య నినాదం. అది పనికొచ్చే నినాదంకాదన్నారు. ఇకపోతే బీసీ కులగణన ఎందుకు చేపట్టడంలేదో కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. కుల వృత్తులకు చేయూతనివ్వకుండా కేంద్ర ప్రభుత్వం బీసీల జీవితాలతో ఆడుకుంటుందనిమీడియా సమావేశంలో ధ్వజమెత్తారు. బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ ఎందుకు చేయడం లేదని, ఓబీసీ రిజర్వేషన్లను ఎందుకు సక్రమంగా అమలు చేయడం లేదని కేంద్రాన్ని ఆమె నిలదీశారు. బీసీ కులగణనపై ఇదివరకే సీఎం కేసీఆర్, మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ కేంద్రాన్ని ప్రశ్నించారు. తాజాగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రంగంలోకి దిగారు. దేశంలో బీసీలకు ఇంత అన్యాయం జరుగుతున్న కూడా ప్రశ్నించకుండా కాంగ్రెస్ పార్టీ పనికిరాని ప్రతిపక్ష పార్టీగా మారిందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేవలం ఎన్నికల సమయంలోనే కాంగ్రెస్, బీజేపీలకు బీసీలపై ప్రేమ వచ్చిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలు అన్ని గమనిస్తున్నారని, సీఎం కేసీఆర్ కి ఎన్నికలు ముఖ్యం కాదని, బీఆర్ఎస్ పార్టీ బీసీలకు చేసినంత మంచి పనులు ఏ పార్టీ చేయలేదన్నారు. జనగణన చేయకుండా కాంగ్రెస్ పార్టీ అడ్డుకుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ చేస్తే కాంగ్రెస్ చేసిన పాపాలు తొలగిపోవని తేల్చి చెప్పారు. 2010కి ముందు దాదాపు రూ. 4 వేల కోట్లు ఖర్చు చేసి బీసీ కులగణన చేపట్టారని, కానీ ఇప్పటి వరకు నివేదికను బహిర్గతం చేసే దమ్మూ ధైర్యం లేని పార్టీ కాంగ్రెస్ అని మండిపడ్డారు. రాజ్యసభలో 2010లో మహిళా బిల్లును ఆమోదించినప్పుడు ఓబీసీ మహిళలకు కోటా కల్పించలేమని కూడా కాంగ్రెస్ స్పష్టం చేసిందని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ సమగ్ర కుటుంబ సర్వే చేపట్టి అన్ని వర్గాలకు అవసరమైన పనులను చేస్తున్నారని చెప్పారు. బీసీ కులగణన ఎందుకు చేపట్టలేదో, ఓబీసీ రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో ఎందుకు ప్రవేశపెట్టలేదో చెప్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని కవిత ప్రశ్నించారు.


2004లోనే ఆర్ కృష్ణయ్యను తీసుకొని అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ను కలిసి ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని సీఎం కేసీఆర్ వినతి పత్రం అందించారు. ఏళ్లు గడిచినా కూడా కాంగ్రెస్, బీజేపీలు అంశంపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ, విశ్వవిద్యాలయాల్లో ఓబీసీ రిజర్వేషన్లను సక్రమంగా అమలు చేయడం లేదన్నారు. కులవృత్తుల కోసం తెలంగాణ సర్కార్ ఎన్నో పథకాలు,

కార్యక్రమాలు చేపట్టిందన్నారు. తమది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదని, బీసీల ప్రభుత్వమన్నారు. సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల పోస్టుల్లో ఎంత మంది బీసీలు ఉన్నారని రాహుల్ గాంధీ చాలా అమాయకంగా మాట్లాడుతున్నారు. యూపీఏ హయాంలో బీసీ, ఎస్సీ న్యాయమూర్తులు ప్రాతినిధ్యం పెంచడానికి ఎందుకు చర్యలు చేపట్టలేదని నిలదీశారు.

## ప్రజల దగ్గర ఉండే ఒక వజ్రాయుధమే ఓటు

(మొదటి పేజి (తరువాయి)

ఒకప్పుడు పాలుగారిన జిల్లా అని. అలాంటి అద్భుతమైన జిల్లాను సమైక్య రాష్ట్రంలో ముఖ్యమంత్రులు దత్తత తీసుకున్నా బాగుపడలేదని కేసీఆర్ పేర్కొన్నారు. పునాది రాళ్లు వేశారే తప్ప.. గుక్కెడు నీళ్లు అందించలేదని మండిపడ్డారు. కృష్ణా, తుంగభద్ర నదులు ఒరుసుకుంటూ పారే ఈ జిల్లాలో గంజి కేంద్రాలు పెట్టించే గతి కాంగ్రెస్ పార్టీ పట్టించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్న తెలంగాణను ఊడగొట్టి.. సమైక్యాంధ్రలో కలిపి మన ప్రాజెక్టులను రద్దు చేశారని అన్నారు. 2004లో తెలంగాణ ఇస్తామని కాంగ్రెస్ పార్టీ పొత్తు పెట్టుకుని మోసం చేసిందని కేసీఆర్ గుర్తు చేశారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మాటలు విని.. బీఆర్?ఎస్? పార్టీని ముంచి



ఎమ్మెల్యేలను కొనే ప్రయత్నం చేశారన్నారు. ఆ తర్వాత వందల మంది ఆత్మ బలిదానాలు, ఉవ్వెత్తున ఉద్యమం ఎగిసి పడితే.. తప్పనిసరి పరిస్థితుల్లో గతిలేక కాంగ్రెస్ పార్టీ తెలంగాణను ఇచ్చిందని కేసీఆర్ తెలిపారు. కరివెన జలాశయం ఎక్కడ కట్టాలని.. ఈ నియోజకవర్గంలోనే గుట్టలన్నీ స్వయంగా తిరిగానని కేసీఆర్ గుర్తు చేశారు. తక్కువ నష్టంతో ఎక్కువ నీళ్లు రావాలని స్వయంగా పరిశీలన చేశానన్నారు. కరివెన రిజర్వాయర్ పనులు పూర్తి కావొచ్చాయని.. అందుబాటులోకి వస్తే దేవరకద్ర నియోజకవర్గంలో మొత్తం 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని సీఎం కేసీఆర్ వివరించారు. ఈ క్రమంలోనే ఎన్నికలు వస్తుంటాయి.. పోతుంటాయని, పార్టీ నడవడిక, విధానం, ప్రజల గురించి ఆలోచన సరళి, అభ్యర్థి మంచి చెడులు చూసి ఓటేయాలని పిలుపునిచ్చారు.


## 40 మందితో బీజేపీ ప్రచారకర్తల జాబితా విడుదల

హైదరాబాద్,నవంబర్6: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ 40 మంది నాయకులతో ప్రచారకర్తల జాబితాను విడుదల చేసింది. ఇందులో 21 మంది బీజేపీ జాతీయ నాయకులు ఉండగా.. 19 మంది రాష్ట్ర బీజేపీ నాయకులు ఉన్నారు. అయితే మాజీ ఎంపీ విజయశాంతికి ఈ జాబితాలో చోటు దక్కలేదు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహా కేంద్ర మంత్రి అమిత్ షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు రాజ్?నాథ్ సింగ్, నితిన్ గడ్కరీకి స్థానం కల్పించింది. అలాగే యడ్యురప్ప, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, పీయూష్ గోయల్, నిర్మలా సీతారామన్, స్మృతి ఇరానీ, పురుషోత్తం రూపాల, అర్జున్ ముండా, భూపేంద్ర యాదవ్, సాధ్వి నిరంజన్ జ్యోతి, మురుగన్, ప్రకాశ్ జవదేకర్, తరుణ్ చుగ్, సునిల్ బన్సల్, అర్వింద్ మీనన్, రవికిషన్, ఏపీకి చెందిన నేత పురంధేశ్వరిని నియమించింది. అందులో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కృష్ణ ప్రసాద్ పేర్లను స్టార్ క్యాంపెయినర్లుగా నియమించింది. బీజేపీ ప్రకటించిన ప్రచారకర్తల జాబితాలో మాజీ ఎంపీ, జాతీయ కార్యవర్గ సభ్యురాలు విజయశాంతి కి చోటు దక్కలేదు. పార్టీ మారుతోందని ప్రచారంతో రాములమ్మను హైకమాండ్ పక్కకు పెట్టినట్లు ప్రచారం జరుగుతోంది. ఇటీవల ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన అజిటేషన్ కమిటీ ఛైర్మన్?గా విజయశాంతి కొనసాగుతున్నారు.

# స్పీడు పెంచిన కాంగ్రెస్సు

## ఎన్ని కుట్రలు చేసినా నా గెలుపు ఎవరూ ఆపలేరు : జగ్గారెడ్డి

హైదరాబాద్,నవంబరు6 70 సీట్లు పక్కా అని ఎమ్మెల్యే జగ్గారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ 15 తర్వాత కాంగ్రెస్ స్పీడ్ ఎవరూ ఆపలేరన్నారు. బీఆర్ఎస్ చెప్పుకోవడానికి ఏ అంశంపై లేక మళ్లీ తెలంగాణ వాదాన్నే ముందుకు తీసుకొస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి విషయంలో ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. సోనియా, రాహుల్, మల్లికార్జున ఖర్గే ఆలోచించి, అందరి అభిప్రాయాలు తీసుకొని ముఖ్యమంత్రిని డిసైడ్ చేస్తారని వెల్లడించారు. కేసీఆర్ తొమ్మిది కిస్తీల ముఖ్యమంత్రి అంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం మళ్ళీ రాదని బీఆర్ఎస్‌కు భయం, అనుమానం పట్టుకుందన్నారు. ఇది మాటల ప్రభుత్వమని గ్రామాల్లో చర్చ నడుస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని బీఆర్ఎస్‌కు అర్థమైందని.. కర్నాటక ప్రభుత్వంపై తెలంగాణ ప్రజలను మిస్ గైడ్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్ధాలు చెప్పి బయటపడాలని కేసీఆర్ భావిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ అవారా పార్టీగా మారిందని ఎమ్మెల్యే తెలిపారు. 50 డ్యాములు కట్టిన కాంగ్రెస్ ఎక్కడ... ఒక్క డ్యామ్‌కే సినిమా చూపిస్తున్న బీఆర్ఎస్ ఎక్కడ అని అన్నారు. ఎన్నికల కోడ్ వచ్చేముందు అన్ని వాగ్ధానాలు ఇచ్చారని.. ఒక్క జీవో కూడా బయటకి రాలేదని తెలిపారు. తెలంగాణ కోసం ఆత్మహత్య చేసుకున్న వాళ్ళ కుటుంబాల గూర్చి కేసీఆర్ ఆలోచించారా అని ప్రశ్నించారు. అమరుల కుటుంబాలను ప్రగతి భవన్ పిలిచి ఒక్క పూటైనా అన్నం పెట్టిండా అని నిలదీశారు. అమరుల కుటుంబాలను ఎందుకు పట్టించుకోలేదని అడిగారు. కొందరు అమాయకులను చంపి వాళ్ళ చేతిలో చిట్టిలు పెట్టిన వాళ్ళు ఎమ్మెల్యేలు, ఎంపీలు అయ్యారన్నారు. బీఆర్ఎస్ నాయకులు యూనివర్సిటీలకు ఎందుకు వెళ్ళలేక పోతున్నారని అన్నారు. ఎంఐఎం సినిమా హైదరాబాద్‌లోనే నడుస్తదని.. ఎంఐఎం, బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ రావద్దని మోదీ, కేసీఆర్ వ్యూహం రచిస్తున్నారన్నారు. కవిత జైలుకి వెళ్తదని బండి సంజయ్ రోజూ ఉపన్యాసాలు ఇచ్చారని.. కవిత అరెస్ట్ డ్రాప్ కాగానే బీజేపీ పని ఖతం అయిందన్నారు. నోరు విప్పినందుకే బండి సంజయ్ అవుట్ అయ్యారన్నారు. బీజేపీలో ఎవరైనా మాట్లాడితే బొంద పెడుతారని... కాంగ్రెస్ పార్టీలో స్వేచ్ఛ ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. "కాంగ్రెస్ దగ్గర పైసలు లేవని.. అందరి దగ్గర బొక్కలు తెలినాయ్. నా దగ్గరికి ఐటీ వాళ్ళు వస్తే నా అప్పుల లిస్ట్ ఇచ్చేస్తా. ఐటీ వాళ్లే నాకు పైసలు ఇచ్చి వెళ్ళాలి. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి కాంగ్రెస్‌ను ఒంటరి చేస్తున్నాయి. ముస్లింలకు ఓవైసీ బ్రదర్స్ ఏం చేశారు. సీఎం ఎవరుంటే వాళ్ళని గొప్ప ముఖ్యమంత్రి అనడం తప్పా ఓవైసీలకు ఏం రాదు. ముస్లింల కోసం ఓవైసీ ఏం చేయట్లేదని... అల్లా ఇదే చెప్పాడా?.. సచ్చిపోయాకా ఏం తీసుకెళ్లగలం? ఏడుగురు మజ్లిస్ ఎమ్మెల్యేలను ఓడగొట్టండి. మజ్లిస్ ఎమ్మెల్యేలను ఓడగొట్టి మాకు అధికారం ఇస్తే మీ జీవితాలను మార్చుతాం. దారుస్సలం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. కాంగ్రెస్ సెక్యులర్ పార్టీ" అంటూ వ్యాఖ్యలు చేశారు.లమంత్రి హరీష్ రావుపై జగ్గారెడ్డి ఫైర్ అయ్యారు. "నేను ఎవరి గురించి నెగెటివ్ మాట్లడను. మేం



ఏం చేస్తామో అది చెప్తాం. ఎప్పుడు కొట్టాలో అప్పుడు కొడతా. ఆయన వంద పంచులు కొడితే నాకు ఒక్క పంచ్ చాలు. హరీష్ రావుకి సమయం వచ్చినప్పుడు సమాధానం చెప్తా. హరీష్ రావుకి నిద్ర కరువైంది. హరీష్ రావుకి నిద్ర పట్టక పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నాడు" అంటూ మండిపడ్డారు. నేను పని చేయకపోతే నా బిడ్డనే అడ్డం పడుతది. రేవంత్ మా పీసీసీ చీఫ్. నేను రేవంత్ అన్నదమ్ములం. ఉప్పు కారం తింటున్నాం కాబట్టి అప్పుడప్పుడు కోపాలు వస్తాయి. అన్నదమ్ములం పంచాయితీ పెట్టుకుంటాం. అవుతల వాడు వచ్చి మా మధ్యలోకి వస్తే ఎటాక్ చేస్తాం. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది.

## నీతిమంతమైన జీవనమే ముఖ్యం

(ఆధ్యాత్మికం )

తిరుమల,నవంబర్6: వేదాల్లో ప్రతిపాఠం చివర 'ఓం శాంతి శాంతి శాంతిః' అనే శాంతి మంత్రం పఠించడంలో ఐక్యత పరమార్థ ముంది. మనలో ఆధ్యాత్మికం, ఆధిదైవికం, ఆధిభౌతికం అనే మూడు రకాల తాపత్రయాలుంటాయి. పూర్వ కర్మానుసారం అనుభవమయ్యే శారీరక, మానసిక తాపాలు ఆధ్యాత్మికం. ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే తాపాలు ఆధిదైవికాలు. చుట్టూ ఉండే జీవుల వల్ల కలిగే బాధలు ఆధిభౌతికాలు. ఈ మూడింటినీ శాంతింప చేయాలన్నదే శాంతి మంత్ర ఉద్దేశం. ఆధ్యాత్మిక కోణంలో జీవనయాత్ర సాగించేందుకు ప్రేమ, సఖ్యత సాధనాలని, అప్పుడే శాంతి చేకూరుతుందని అంతరార్థం. 'అందరి కోసం ఒక్కడు నిలిచి.. ఒక్కడి కోసం అందరు కలిసి..' అన్న కవి వాక్కుకి నిలువెత్తు నిదర్శనం ఐక్యత. మనిషి మనీషిగా ఎదగడానికి కుటుంబం తో మొదలు పెట్టి చుట్టూ ఉన్న పరిసరాలు, పర్యావరణం వరకూ ఐక్యతే మనల్ని కాపాడుతుంది. సుఖసౌఖ్యాలను ఇస్తుంది. ప్రశాంతత చేకూర్చి సంతోషాలను పంచుతుంది. ప్రజల మేలు తన మేలుగా, ప్రజల సౌఖ్యమే తన సౌఖ్యంగా, ప్రజల సమ్మతమే తన సమ్మతిగా, ప్రజల హితమే తమ హితంగా పాలకులు భావించాలని మహాభారతం చెబుతోంది.లోకంలోని సమస్త శాస్త్రాలు, విజ్ఞానాలు బోధిస్తున్నది ఒక్కటే– అదే సుపరిపాలన. దీని కోసమే ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన మహనీయులెందరో గత చరిత్రలో దర్శనమిస్తారు. మనిషిగా పుట్టడమే ఒక భాగ్యం. అందులోనూ ప్రజలను పాలించే అధికారం దక్కడం ఇంకొక అదృష్టం. ఇలాంటి అదృష్టాన్ని తుచ్ఛమైన సుఖాలకోసం, శాశ్వతంగాని సంపదల కోసం, మరణానంతరం వెంటరాని ఆస్తులకోసం పాలకులు పెడదారులు పట్టడం సరికాదు. మనిషి నూరేళ్లు బతికితే గొప్ప. అందులో సగం జీవితం అక్రమార్జనలకు, అశాంతిమయ జీవనానికి వెచ్చిస్తే బతుకుకు అర్థం ఉండదు. పాలకులు కడిగిన ముత్యాల్లాగా కల్మషం అంటకుండా నీతిమంతంగా బతకాలి!

## అభివృద్ధిని ఆదరించి పట్టం కట్టాలి

వరంగల్,నవంబరు6: పదేండ్ల ప్రస్థానంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ఆదరించి పట్టం కట్టాలని, తన బలం..బలగం నియోజకవర్గ ప్రజలేనని పరకాల ఎమ్మెల్మే అన్నారు. సంగెం మండలం తిమ్మాపూర్, గాంధీనగర్ గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ శ్రేణులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా పూలవర్షం కురిపించారు. మహిళలు మంగళహారతులతో కుంకమదిద్దారు. కోలాటలతో అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేండ్ల కాలంలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధిని ఒక్కొక్కటిగా వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోనే కాకుండా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేసేది ఒక్క బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోనే కాంగ్రెస్ పార్టీ కాపీ కొట్టిందన్నారు. మీ అందరి సహకారంతో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసుకున్నామని తెలిపారు. మండలంలోని కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమలో ఏర్పాటవుతున్న కంపెనీలలో నియోజకవర్గానికి చెందిన మహిళలకు, యువతకు ఉద్యోగాల నియామకంలో మొదటి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి దీవిస్తే మరింత అభివృద్ధికి కృషి చేస్తానని, మీకు అండగా ఉంటానని తెలిపారు.

## యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి



యాదగిరిగుట్ట,నవంబరు6:యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామివారిని త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి దర్శించుకున్నారు. సోమవారం ఉదయం కుటుంబ సమేతంగా యాదాద్రికి చేరుకున్న ఇంద్రసేనారెడ్డి.. స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం వారిని వేదపండితులు ఆశీర్వదించగా, ఆలయ ఈవో గీతా.. తీర్థప్రసాదాలు అందజేశారు.బీజేపీ సీనియర్ నేత అయిన ఇంద్రసేనా రెడ్డి.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు. బీజేపీ నుంచి 1983, 1985, 1999లో మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అక్టోబర్ 18న త్రిపుర గవర్నర్‌గా నియమితులయ్యారు. అదే నెల 26న గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు.

## నాగర్ కర్నూల్‌లోతల్లీకూతుళ్లు మృతి

నాగర్ కర్నూల్,నవంబరు6:బట్టలు ఉతకడానికి చెరువుకు వెళ్లిన తల్లీకూతుళ్లు మృతి చెందారు. ఈ ఘటన నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని నాగనోలు గ్రామంలో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళ్తే.. నాగనోలు గ్రామానికి చెందిన నారమ్మ(55), ఆమె కూతురు సైదమ్మ(37) శనివారం బట్టలు ఉతకడానికి సమీపంలోని చెరువులోకి వెళ్ళగా ప్రమాదవశాత్తు చెరువులో పడ్డారు. గమనించిన స్థానికులు కాపాడే ప్రయత్నం చేసిన ఫలితం లేకపోయింది. ఆదివారం వారి మృతదేహాలను వెలికి తీశారు. సైదమ్మ భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. మృతుల నివాసాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

## దళితులు ఎవరూ జగన్మోహన్ రెడ్డి మాటలు నమ్మరు : వర్ల రామయ్య

అమరావతి,నవంబరు6 రాష్ట్రంలోని దళితులు ఎవరూ జగన్మోహన్ రెడ్డి అతని ప్రభుత్వ మాటలు నమ్మే పరిస్థితిలో లేరని టీడీపీ దళిత విభాగాల కార్యక్రమాలతో తేలిపోయిందని తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య వ్యాఖ్యలు చేశారు. సోమవారం దళిత సమ్మేళన సభలో ఆయన మాట్లాడుతూ.. ఎంఎస్ రాజు సైకిల్ యాత్రతో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి నూకలు చెల్లాయని అర్థమైందన్నారు. జగన్ రెడ్డి పాలనలో దళితులకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు లేవా? అని ప్రశ్నించారు. వారు నిత్యం వేధింపులు... అవమానాలు.. హత్యలు.. అత్యాచారాలకు గురికావాల్సేందేనా అని ఆయన నిలదీశారు. డాక్టర్ సుధాకర్ నుంచి శ్యామ్ కుమార్ వరకు దళితజాతిపై జరిగిన ప్రతి దాడి.. ప్రతి ఘటన జగన్ దళితవ్యతిరేక పాలనకు నిదర్శనమన్నారు. జగన్ రెడ్డి ఏలుబడిలో దళితులు హాలో లక్ష్మణా అని అల్లాడుతున్నారని వ్యాఖ్యలు చేశారు. దళిత యువకుడిపై మూత్రం పోస్తే .. ముఖ్యమంత్రి స్పందించడా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ దళిత నేతలు, దళిత మంత్రులు జరుగుతున్న దారుణాలపై ముఖ్యమంత్రిని ప్రశ్నించరా అని అన్నారు. ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి ఒక స్టుపిడ్ అని... దళిత యువకుడిపై మూత్రం పోస్తే నారాయణస్వామిలో చలనం లేకపోవడం బాధాకరమన్నారు.

## మాంద్యంలో బ్రిటన్!

పెరుగుతున్న వడ్డీ రేట్లు, నిరుద్యోగం.. అసలేం జరుగుతోంది?



బ్రిటన్!, పెరుగుతున్న వడ్డీ రేట్లు, నిరుద్యోగం బ్రిటన్‌ను కలవరపెడుతున్నాయి. దేశం మాంద్యంలోకి వెళ్లిపోతోందని పలువురు విశ్లేషకులు భావిస్తున్నారు. పెరుగుతున్న వడ్డీ రేట్లు, అధికమవుతున్న నిరుద్యోగం కారణంగా బ్రిటన్ బహుశా ఇప్పటికే మాంద్యంలో ఉన్నట్లు బ్లూమ్‌బర్గ్ ఎకనామిక్స్ విశ్లేషణ పేర్కొంటోంది.

వరుసగా తిరోగమనం

వరుసగా రెండు త్రైమాసికాల్లో వృద్ధి మందగించిన క్రమంలో ఈ సంవత్సరం ద్వితీయార్థంలో తేలికపాటి మాంద్యం ఏర్పడే అవకాశం 52 శాతం ఉందని పరిశోధకులు అంచనా వేశారు. త్వరలో బ్రిటన్ జీడీపీ గణాంకాలు అధికారికంగా వెలువడనున్న నేపథ్యంలో ఈ విశ్లేషణ ప్రచురితమైంది.

వృద్ధి సంకోచం తేలికపాటిగానే కనిపిస్తున్నప్పటికీ ఈ అసమానతలు మాంద్యానికి దారితీసినట్లు బ్లూమ్‌బెర్గ్ ఎకనామిక్స్ అనలిస్ట్ డాన్ హాన్సన్ ప్రచురణ నోట్‌లో పేర్కొన్నారు. సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో బ్రిటన్ జీడీపీ 0.1 శాతం పడిపోయిందని ఆర్థికవేత్తలు అంచనా వేశారు. దేశంలో ప్రస్తుతం నిరుద్యోగం, 4.3 శాతం ఉండగా 2026 నాటికి ఇది 5.1 శాతానికి పెరుగుతుందని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ అంచనా వేసింది.రిషి సునక్‌కు తలనొప్పిగా మాంద్యం!

బ్రిటన్‌లో వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రస్తుత ఆర్థిక మాంద్యం ప్రధానమంత్రి రిషి సునక్‌కు తలనొప్పిగా మారనుంది. ఈ పరిస్థితుల్లో బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ వడ్డీ రేట్లను తగ్గించే అవకాశాలు అనివార్యం కానున్నాయి.

తన అంచనాల్లో ఇప్పటికే తేలికపాటి మాంద్యాన్ని సూచించిన బ్లూమ్‌బెర్గ్ ఎకనామిక్స్ మూడో త్రైమాసికంలో జీడీపీ తిరోగమన అవకాశం 70 శాతం ఉంటుందని అంచనా వేస్తోంది. జులైలో 0.6 శాతం జీడీపీ క్షీణించగా ఆగస్టులో పెద్దగా పుంజుకోలేదు. కాగా బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ మాత్రం మాంద్యానికి 50 శాతఅవకాశం ఉంటుందని అంచనా వేస్తోంది.

## బస్సు ప్రమాదం చాలా ఆందోళనకు గురిచేసింది

### - పురందేశ్వరి

విజయవాడ,నవంబరు6 :రాష్ట్రంలోనే అతిపెద్ద బస్టాండ్‌లో బస్సు ప్రమాదం ఆందోళనకు గురి చేసిందని ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి అన్నారు. సోమవారం విజయవాడలో జరిగిన బస్సు ప్రమాదంపై మీడియాతో మాట్లాడుతూ ఈ బస్టాండ్‌కు నిత్యం వేలాది మంది ప్రయాణం నిమిత్తం ప్రయాణికులు వస్తుంటారన్నారు. అటువంటి బస్టాండ్‌లో ఈ తరహా సంఘటన చోటు చేసుకోవడం ముగ్గురు మృతి చెందడం బాధాకరమన్నారు. జరిగిన సంఘటనకు సంబంధించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## కేసీఆర్ ప్రయాణిస్తున్న హెలిక్యాప్టర్‌లో సాంకేతిక లోపం



హైదరాబాద్,నవంబరు6 ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రయాణిస్తున్న హెలిక్యాప్టర్‌లో సాంకేతిక లోపం తలెత్తింది. అప్రమత్తంగా వ్యవహరించిన పైలెట్ వెంటనే లోపాన్ని గుర్తించి హెలిక్యాప్టర్‌ను తిరిగి ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌కు క్షేమంగా మళ్లించాడు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రం నుంచి హెలిక్యాప్టర్‌లో దేవరకద్రకు బయలుదేరిన కాసేపటికే ఈ ఘటన చోటుచేసుకుంది. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని దేవరకద్ర, నారాయణపేట, మక్తల్, గద్వాల్ నియోజకవర్గాల్లో? జరిగే ప్రజా ఆశీర్వాద సభల్లో ఇవాళ సీఎం కేసీఆర్ ఓటర్లను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. హెలిక్యాప్టర్‌లో సాంకేతిక లోపంతో ఆయన పర్యటన ఆలస్యమైంది. అయితే సీఎం తన పర్యటనను రద్దు చేసుకోలేదని, మరో హెలిక్యాప్టర్ రాగానే యథావిధిగా కొనసాగిస్తారని అధికారులు తెలిపారు.

మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

## నామినేషన్ దాఖలు




పాలకుర్తి,నవంబరు6 బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నామినేషన్ దాఖలు చేశారు. పాలకుర్తిలోని తహశీల్దార్ కార్యాలయంలో మొదటి సెట్ నామినేషన్ సమర్పించారు. అంతకుముందు సోమేశ్వర శ్రీ లక్ష్మినరసింహ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఆయన.. పట్టణంలో భారీ ర్యాలీ తీశారు.

కార్యర్తలు, అభిమానులతో కలిసి తహశీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు 1994 నుంచి వరుసగా ఎమ్మెల్యేగా ఎన్నికవుతూ వస్తున్నారు. 1994లో తొలిసారి వర్ధన్నపేట నుంచి గెలుపొంది అసెంబ్లీలో అడుగుపెట్టారు. 1999, 2004లో కూడా అదే నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు. అయితే 2009లో జరిగిన నియోజకవర్గాల పునర్విభజనలో వర్ధన్నపేట ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానంగా మారింది. అప్పటివరకు ఉన్న చెన్నూరు నియోజకవర్గం పాలకుర్తిగా అవతరించింది. 2009 సాధారణ ఎన్నికల్లో దయాకర్ రావు పాలకుర్తి నుంచి పోటీ చేసి నాలుగోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు.

## మహమ్మద్ అజారుద్దీన్‌పై నాలుగు కేసులు



హైదరాబాద్,నవంబరు6 :హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ నేత మహమ్మద్ అజారుద్దీన్‌పై నాలుగు కేసులు నమోదయ్యాయి. హెచ్‌సీఏ లో భారీ అవినీతి జరిగిందని ఆయన ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో రాచకొండ పోలీసులు అజారుద్దీన్‌పై నాలుగు కేసులు నమోదు చేశారు. మరోవైపు తనపై నమోదైన నాలుగు కేసుల్లో బెయిల్ కోసం మల్కాజ్‌గిరి కోర్టును ఆయన ఆశ్రయించారు.హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఉప్పల్ స్టేడియంలో వివిధ సామగ్రి కొనుగోళ్లలో కోట్ల రూపాయల గోల్ మాల్ జరిగిందని అజారుద్దీన్‌పై ఆరోపణలు వచ్చాయి. హెచ్‌సీఏలో కోట్ల రూపాయల నిధులు గోల్‌మాల్ చేశారని.. టెండర్ల పేరుతో థర్డ్ పార్టీకి నిధులు కట్టబెట్టారని అజారుద్దీన్‌పై కేసు నమోదు అయింది. అగ్నిమాపక పరికరాలు, క్రికెట్ బంతులు, బకెట్ కుర్చీలు, జిమ్ సామాగ్రితో సహా అనేక పరికరాల కొనుగోలు వ్యవహారంలో అవకతవకలు జరిగినట్లు తేలడంతో రాచకొండ పోలీసులు ఆయనపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. మరోవైపు నవంబర్ 30న జరగనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి అజారుద్దీన్ సిద్ధమైన విషయం తెలిసిందే. జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి ఆయన పోటీ చేయాలని భావిస్తున్నారు.

## బస్సు ప్రమాదంలో చనిపోయిన వారికి రూ. 10 లక్షల ఆర్థిక సహాయం

అమరావతి,నవంబరు6 :విజయవాడ బస్సు ప్రమాద మృతుల కుటుంబాలకు ఏపీ సర్కార్ ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలకు రూ.10లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందజేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశించారు. అలాగే ఘటనపై విచారణ చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. విజయవాడ బస్టాండ్‌లో జరిగిన బస్సు ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి విచారం వ్యక్తం చేశారు. బాధితుల కుటుంబాలకు సంతాపం తెలియజేశారు. ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రమాద ఘటనపై సీఎం జగన్‌కు అధికారులు వివరాలు అందజేశారు. ఆర్టీసీ బస్సు ప్రమాదవశాత్తూ ఫ్లాట్‌ఫాం మీదకు దూసుకుపోవడంతో ఈ ఘటన జరిగినట్లు తెలిపారు. ప్రమాదానికి దారి తీసిన కారణాలపై విచారణ చేయాలని సీఎం ఆదేశించారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు వెంటనే పరిహారం అందించాలని, గాయపడ్డ వారికి మెరుగైన చికిత్స అందించాలని సీఎం జగన్ ఆదేశాలు జారీ చేశారు. ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందగా పలువురు తీవ్రంగా గాయపడ్డారు. విజయవాడ నుంచి గుంటూరు వెళ్లాల్సిన మెట్రో లగ్జరీ బస్సు బ్రేకులు ఫెయిల్ కావడంతో ఫ్లాట్ ఫాంపైకి దూసుకువెళ్లిందని స్థానికులు చెబుతున్నారు. మృతుల్లో కండెక్టర్, ఒక మహిళ, 10 నెలల చిన్నారి ఉన్నట్లు సమాచారం. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన ప్రదేశానికి చేరుకుని క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి.. ప్రమాదంపై పరిశీలిస్తున్నారు.

# ప్రజాసంకల్పయాత్రకు నేటితో 6 వసంతాలు పూర్తి...


## 175కు 175 సీట్లు సాధించి తీరతాం ధీమా వ్యక్తం చేసిన ఎమ్మెల్సీ ఇసాక్ బాషు...

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 6. జనవాహిని న్యూస్.రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు నిర్వహించిన ప్రజాసంకల్పయాత్ర నేటికీ ఆరు సంవత్సరాలు పూర్తి చేసుకోవడం జరిగింది. ఈ శుభ తరుణంలో నంద్యాల పట్టణంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఎమ్మెల్సీ ఇసాక్ బాషా ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ముందుగా డా.వైఎస్సార్ చిత్రపటానికి, అలాగే శ్రీనివాసనగర్, చామకాల్వ సెంటర్ లలోని వైస్సార్ విగ్రహాలకు పూలమాలాలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా వారు ప్రజాసంకల్పయాత్ర సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు, చేపట్టిన కార్యక్రమాల గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజాసంకల్పయాత్ర లో ప్రజలకు అతి దగ్గరగా ఉంటూ, వారి యొక్క కష్టాలను, ఇబ్బందులను తెలుసుకొని వాటి పరిష్కారానికి అనేక రకాల సంక్షేమ పథకాలను అమలు చేసి వాటిని 99% నెరవేర్చారని తెలిపారు. ఎన్నికల ముందు మేనిఫెస్టోలో తెలిపిన హామీలనే కాకుండా తెలపని అనేక హామీలను నెరవేర్చామని చెప్పడానికి గర్విస్తున్నామన్నారు. గతంలో అధికారం చేపట్టిన ప్రభుత్వాలు వారు ఇచ్చిన



మేనిఫెస్టోలను అమలు చేయలేదని, వాటి జాడ తెలియకుండా దాచి పెట్టారని విమర్శించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రాష్ట్రంలో నూతన విప్లవాత్మక విధానాలను అమలు చేస్తూ దేశంలో ఏ రాష్ట్రంలో చేపట్టాలని ప్రజాసంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో 175 సీట్లకు 175 సీట్లు సాధిస్తామని దీమా వ్యక్తం చేశారు. అలాగే నంద్యాలలో ఇంతకు ముందు వచ్చిన మెజారిటీ కంటే మరింత మెజారిటీని సాధించి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డిని ఎమ్మెల్యే గా గెలిపించుకు తీరదామని తెలిపారు. రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి కి ప్రజలు అండగా ఉండాలని, రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ పార్టీని ఆశీర్వదించి అత్యధిక మెజార్టీని అందివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహేశ్వర్ రెడ్డి, రాష్ట్ర స్మాల్ ఇండస్ట్రియల్ డైరెక్టర్ కలం, రామలింగారెడ్డి, నంద్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ లు గంగిశెట్టి శ్రీధర్, పాంశావళి, నంద్యాల పట్టణ అధ్యక్షులు పున్న శేషయ్య, జాకీర్ హుస్సేన్, మాజీ మున్సిపల్ చైర్మన్ కైపరాముడు, జిల్లా లీగల్ జిల్లా అధ్యక్షుడు రామసుబ్బయ్య, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ విజయ శేఖర్ రెడ్డి ,వైఎస్ఆర్సిపి వాణిజ్య విభాగం అధ్యక్షుడు అడ్డగల మల్లికార్జున, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు శంకర్ నాయక్, మరియు వైఎస్ఆర్సిపి కౌన్సిలర్స్ వార్డు ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు.

# మహానంది క్షేత్రంలో వేద పారాయణం మూగ పోయిందని మహానందీశ్వర క్షేత్ర పరిరక్షణ సమితి వారు జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డికి స్పందనలో సోమవారం ఫిర్యాదు చేశారు.



మహానంది. నవంబర్ 6. జనవాహిని న్యూస్.మహానంది శైవ క్షేత్రంలో వేద పారాయణం చేయడానికి నలుగురు వేద పండితులు ఉన్నప్పటికీ వేద పరాయణం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నెలకు దేవస్థానం నుండి నాలుగు లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్న వేద ధర్మం పాటించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రముఖ క్షేత్రాలలో వేద పారాయణం చేయడం ఒక సనాతన ధర్మంగా వస్తున్నదని అటువంటి వేదాన్ని మహానంది క్షేత్రంలో పట్టించకపోవడం బాధాకరమని క్షేత్రానికి అంత మంచిది కాదని పేర్కొన్నారు. దేవస్థాన అధికారులు ధర్మకర్త మండలి సభ్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కారణమని తెలిపారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం వేద పారాయణం చేయాల్సి ఉండగా వేద పండితులు దేవస్థానానికి సంబంధించిన మిగతా పనులు చేసుకుంటూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రతిరోజు వేద పారాయణం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సనాతన హిందూ ధర్మానికి వేదమే ఆధారమని అటువంటి వేద పారాయణం నిర్వహించకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పరిరక్షణ సమితి సభ్యులు పలువులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలో బారీ చేరికలు

## - మంథనిలో మారుతున్న సమీకరణాలు -రోజు రోజుకు పెరుగుతున్న గులాబీదళం

## -పుట్ట మధూకర్‌కు మద్దతుగా నిలుస్తున్న వైనం

## -ముత్తారం మండల కేంద్రం నుంచి 50 మంది యువకులు భీఆర్ఎస్ లో చేరిక

పెద్దపల్లి: రామగిరి: (జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్,)బీఆర్ఎస్ పార్టీలో రోజురోజుకు చేరికల పర్వం కొనసాగుతూనే ఉంది. కాంగ్రెస్ బీజేపీలకు చెందిన నాయకులు,కార్యకర్తలు స్వచ్ఛందంగా బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు. మంథని నియోజకవర్గంలోని తూర్పు మండలాలతో పాటు రామగిరి,కమాన్‌పూర్, మహాదేవపూర్, కాటారం,ముత్తారం మండలాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ గూటికి చేరుతుండటంతో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. గత వారం రోజులుగా తూర్పు ప్రాంతంలోనే కాంగ్రెస్‌కు కంచుకోటగా నిలిచే కాటారం మండలం నుంచి బారీగా చేరికలు జరుగుతు న్నాయి. దీంతో రోజురోజుకు మంథనినియో జకవర్గంలో గులాబీ సైన్యం పెరిగిపోతుంది. బారీ చేరికలతో కారు స్పీడ్‌కు కాంగ్రెస్ బేజారవు తుందని పలువురు మేదావులు పేర్కొంటున్నారు. తాగా మంథని పట్టణంలోని రాజగృహాలో పలు




మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ గూటికి చేరారు.

ముత్తారం మండల కేంద్రం నుంచి 50 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరగా వారికి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లోకి రావడం జరిగిందని, అభివృద్ధి, సేవ చేసే బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌కు అండగా నిలిచి ఆయన గెలుపు కోసం పనిచేస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు.

# పొన్నం ప్రభాకర్ అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో పలువురి చేరిక



( జనవాహిణి స్టాఫ్ రిపోర్టర్ చిట్యాల భానుబాబు )చిగురుమామిడి మండలం రేకొండ గ్రామం నుండి పలువురు మాజీ నాయకులు పొన్నం ప్రభాకర్ గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారుపార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన వారిలో చాడ మహిపాల్ రెడ్డి. మాజీ ఉప సర్పంచ్. మాడ మల్లారెడ్డి మాజీ ఉప సర్పంచ్. చాడ వీరారెడ్డి. మాజీ రెడ్డి సంఘం అధ్యక్షులు. గంగం రవీందర్ రెడ్డి. చాడ శ్రీనివాసరెడ్డి. ఓరుగంటి శ్రీనివాసరెడ్డి. తీగల సమ్మయ్య. పిట్టల తిరుపతి. నక్క లింగయ్య. గంద్రతి తిరుపతి. పిరల వేణు. మరియు తదితరులను పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుసరి స్తున్న విధానాలను చూసి ముఖ్యంగా ఆరు గ్యారెంటీ స్కీమ్%శ్రీ% లను చూసి, తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకోవడానికి అనేక మంది యువకులు కాంగ్రెస్ పార్టీలోచేరడానికి ఎందుకు వస్తున్నారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు రేకొండ నుంచి బీఆర్ఎస్ నుంచి ముఖ్య నాయకులు కొంతమంది త్వరలో చేరనున్నట్లు సమాచారం

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి. పిసిసి మెంబర్ బొమ్మనపల్లి అశోక్ రెడ్డి. జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టమల్ల రవీందర్. జిల్లా అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్. యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బోయిని నరేష్. కానవేని శ్రీనివాస్. దొడ్ల రమణ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు

# మాదిగ ' విశ్వరూప ' మహాసభ ను విజయవంతం చేయండి..!

జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి నవంబర్ 06 :ఈ నెల 11న జరిగే మాదిగ, మాదగ ఉపకులాల విశ్వరూప మహాసభను విజయవంతం చెయ్యాలని బషీరాబాద్ మండల్ ఎంఆర్పిఎస్ ఇంచార్జి కృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడుతూ... మందకృష్ణ మాదిగ ఎం ఆర్ పి ఎస్ స్థాపించి 30 సంవత్సరాలుగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలన్న డిమాండ్ ను గుర్తించి ఈనెల11న హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో జరిగే మాదిగ, ఉపకులాల విశ్వరూప మహాసభకు ముఖ్యఅతిథిగా భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విచ్చేస్తున్న సందర్భంగా ఈ సభను విజయవంతం చేయాలని ఆయన అన్నారు. 76 ఏళ్ల స్వతంత్ర భారతంలో ఎన్నో ప్రభుత్వాలు మారాయి ఎందరో పాలకులు మారారు ఎందరో ముఖ్యమంత్రిలు మారారు ఎందరో ప్రధాన మంత్రులు మారారు కానీ మాదిగ



మాదిగ ఉపకులాల తలరాత మారలేదు ఎస్సీ ఉమ్మడి రిజర్వేషన్ల వల్ల మాదిగ ఉపకులాలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఇకపై ఈ అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఈ నెల 11న విశ్వరూప మహాసభకు బషీరాబాద్ మండలం నుండి మాదిగ మాదిగ ఉపకులాల ప్రజలు నాయకులు ప్రతి ఒక్కరు ఇంటికి తాళాలు వేసి లక్షలాదిగా ఈ సభకు విచ్చేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ప్రవీణ్ మాదిగ, గోపాల్ , మధు, శేఖర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ లో భారీగా చేరికలు



జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి నవంబర్ 06:లఈ రోజు బషీరాబాద్ మండలం ఎక్మయి గ్రామం నుండి మాజీ ఎంపీటీసీ కాశప్ప అధ్వర్యంలో పెద్ద సంఖ్యలో మహిళలు చేరడం జరిగింది వారిని విఠల్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు బిఆర్ఎస్ తోనే గ్రామాల అభివృద్ధి జరిగిందని అందుకే మళ్ళీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి కి ఓటు వేసి గెలిపిస్తే ఇంకా అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో పట్లోల శ్రీనివాస్ రెడ్డి, మధు సూదన్ గౌడ్, శామప్పా , దశరథ్, మనిక్యప్ప, చంద్రయ్య. నర్సింలు, యువకులు గంగాధర్,శనప్ప,గోపాల్, శ్యామ్ సుందర్ శ్రీనివాస్, ఏల్లప్ప, శేఖర్, శ్రీనివాస్ రెడ్డి మహిళలు పాల్గొన్నారు

# నంద్యాల జిల్లా లోని నంద్యాల టౌన్, పాణ్యం, బేతంచర్ల, డోన్ మండలాల పరిధిలో గత కొద్దినెలలుగా మోటార్ సైకిల్ ల పైన ప్రయాణించే వ్యక్తుల ను అడ్డగించి,మారణాయిధాలతో దాడి చేసి, బెదిరించి నగలు , డబ్బులని దోపిడీ చేసే ముఠా అరెస్టు.

## ఎస్పీ రఘువీర్ రెడ్డి



ఫిర్యాది :- షఫీనా జాస్మిన్ మరియు ఆమె స్నేహితుడు అనిల్ కుమార్
అరెస్ట్ చేసిన స్థలం :- తమ్మరాజుపల్లి గ్రామము వద్ద గల రాజస్థాన్ డాబా దగ్గర

అరెస్టు కాబడిన వారి వివరాలు.
1) చెంచు దాసరి వీరయ్య ఏ గడ్డల వీరయ్య %యా/శీ% గొలుసన్న వయస్సు 37 సంవత్సరాలు,
2) చెంచు దాసరి రామకృష్ణ %యా/శీ% గోలుసన్న వయస్సు 33 సంవత్సరాలు.
3) చిగుర్ల గోలుసన్న ఏ గొలుసు గాడు %యా/శీ% ఈతపీచు వయస్సు 45 సంవత్సరాలు (ప్రస్తుతం బండి ఆత్మకూర్ మండలం నారాయణాపురం గ్రామము నివాసం)
4) నిమ్మల వీరన్న %యా/శీ% బళ్ళారి వయస్సు 35 సంవత్సరాలు
5) తోట రాజేష్ %యా/శీ% ఘన్న వయస్సు 21 సంవత్సరాలు. (ప్రస్తుతం మహానంది మండలం మరియు గ్రామము నివాసం
6) జయంపు సురేశ్ %యా/శీ% మద్దిలేటి వయస్సు 20 సంవత్సరాలు.

అందరిదీ స్వగ్రామము ఇందిరా నగర్(చెంచు కాలనీ) , పాణ్యం గ్రామము మరియు మండలం.

అరెస్టు కావల్సిన వారి వివరాలు .
1) చెంచు దాసరి గొలుసన్న %యా/శీ% ఈదన్న
2) చెంచు దాసరి అశోక్ %యా/శీ% దాసరి వీరయ్య
3) చెంచు దాసరి నరసింహ %యా/శీ% దాసరి వీరయ్య.

అందరిదీ ఇందిరా నగర్ (చెంచు కాలనీ), పాణ్యం గ్రామము మరియు మండలం.

రికవరీ చేసిన సొత్తు :
1) ఒక బంగారు సాదా చైన్- బరువు 7 గ్రాములు
2) ఒక నల్ల పూసల దండ %--% బరువు 10 గ్రాములు
3) ఒక బంగారు బ్రేస్ లెట్ %--%బరువు 7 గ్రాములు.
4) రెండు బంగారు ఉంగరాలు %--%బరువు 4 గ్రాములు
5) ఒక జత బంగారు చెవి కమ్మలు- బరువు 3 గ్రాములు
6) ఒక బంగారు ముక్కు పుడక
7) ఒక సెల్ ఫోన్
8) ఒక జత కాళ్ళ వెండి పట్టీలు %--%బరువు 150 గ్రాములు

మొత్తము సుమారు 31 గ్రాముల బంగారు ఆభరణాలు, 150 గ్రాముల ఒక జత కాళ్ళ వెండి పట్టీలు, ఒక సెల్ ఫోన్ యొక్క మొత్తం విలువ 2,10,000/-.

వివరణ: 18.08.2023 వ తేదీన మధ్యాహ్నం సుమారు 1.30 గంటల సమయములో తమ్మరాజుపల్లి నుండి సిమెంట్ నగర్ కి వెళ్ళే ఘాట్ రోడ్ నందు, పాణ్యం వైపుగా మోటార్ సైకిల్ మీద వస్తున్న షఫీనా జాస్మిన్ మరియు ఆమె స్నేహితుడు అనిల్ కుమార్ లను కొందరు గుర్తు తెలియని వ్యక్తులు అడ్డగించి వారిని మారణాయుధాలతో బెదిరించి వారి వద్ద నుండి సుమారు 31 గ్రాముల బంగారు ఆభరణాలు, రెండు వాచీలు, రెండు సెల్ ఫోన్ లు మరియు 5,000/- నగదుని దోచుకొన్నారని ఫిర్యాదు రాగా, పాణ్యం %యా×% గారు కేసు నమోదు చేసి ధర్యాప్తు ప్రారంభించినారు.



? ఆ తరువాత నంద్యాల టౌన్ చాపిరేవుల టోల్ గెట్ పరిసర ప్రాంతాలలో మోటార్ సైకిల్ పైన వెళ్తున్న మరొక జంటపై దాడిచేసి వారి వద్ద నుండి 4 సెల్ ఫోన్ లు మరియు 150 గ్రాముల వెండి పట్టీలను లాక్కోవడం జరిగింది.

? అలాగే తమ్మరాజుపల్లి ఘాట్ లో వెళ్తున్న ఒక లారీ డ్రైవర్ ను బెదిరించి అతని వద్ద నుండి 5 బియ్యం ప్యాకెట్లను, శాంతిరామ్ కాలేజ్ ప్రక్కన గల పొలాల్లో ఉన్న రైతుని బెదిరించి అతని వద్ద నుండి 25,000/- నగదుని,

? అలాగే చాపిరేవుల టోల్ గెట్ కి దగ్గరలో మోటార్ సైకిల్ మీద వెళ్తున్న ఇద్దరు వ్యక్తులను బెదిరించి వారి వద్ద నుండి 2,000/- నగదుని లాక్కోవడం జరిగింది.

? ఈ విధముగా గత కొద్దికాలముగా నంద్యాల, పాణ్యం, బేతంచర్ల, డోన్ మండలాలలో మోటార్ సైకిల్ పైన ప్రయాణించే ప్రయాణికులను టార్గెట్ చేసుకొని వారి పై మారణాయిధాలతో దాడి చేసి వారి వద్ద నుండి నగలు, డబ్బు దోచుకోవడమేకాకుండా పాణ్యం మండలములోని పిన్నాపురం, సుగాలిమెట్ట మరియు కందికాయపల్లి గ్రామ కొండలలో నాటుసారా బట్టీలు పెట్టి, నాటు సారాయి తయారుచేసి సాదారణ ప్రజానీకానికి ఆరోగ్యము దెబ్బతినేలా బూట్ లేగ్గింగ్ చర్యలకు పాల్పడుతున్న పై దోపిడీ దారుల ఆట కట్టించడానికి, నంద్యాల జిల్లా ఎస్పీ %బ్రా ఖ%. రఘువీర్ రెడ్డి %×బ్రా% గారి ఆదేశాలమేరకు పాణ్యం %జ×%, పాణ్యం %యా×% మరియు గడివేముల %యా×% మరియు పాణ్యం సర్కిల్ సిబ్బందిని ప్రత్యేక బృందాలుగా ఏర్పరిచి, సదరు వ్యక్తులను అరెస్టు చేయుటకి చర్యలు తీసుకోగా, నంద్యాల %ఇబ్రా జ% మహేశ్వర రెడ్డి గారు మరియు పాణ్యం %జ×, ఐ%. వేంకటేశ్వర రావు గారి పర్యవేక్షణలో ఈ రోజు పాణ్యం %యా×% గారు తన సిబ్బందితో కలిసి పాణ్యం మండలం తమ్మరాజుపల్లి గ్రామము దగ్గర గల రాజస్థాన్ డాబా దగ్గర పై ముద్దాయిలను అరెస్టు చేసి వారి వద్ద నుండి పలు కేసుల్లో చోరీ కాబడిన పై వస్తువులను, మరియు నేరము చేయడానికి ఉపయోగించిన 3 కత్తులను స్వాధీనం చేసుకోవడమయినది.

పై నేరస్థుల అరెస్టు పెండింగ్ లో ఉన్న కేసుల వివరాలు.

పై నేరస్థులను అరెస్టు చేయడములో కీలక పాత్ర పోషించిన పాణ్యం %జ×, ఐ% వేంకటేశ్వర రావు, పాణ్యం %యా×్రా%.అశోక్, గడివేముల %యా×, దీ% వెంకట సుబ్బయ్య మరియు వారి సిబ్బందిని నంద్యాల జిల్లా %బ్రా% రఘు వీర్ రెడ్డి %×బ్రా% గారు అభినందించి రివార్డులను ప్రకటించడం అయినది.

%చీజు%: అరెస్టు అయిన ముద్దాయిలలో
1) చెంచు దాసరి వీరయ్య ఏ గడ్డల వీరయ్య పైన 2009 సంవత్సరం నుండి ఇప్పటి వరకూ 17 క్రిమినల్ కేసులు కలవు
2) చిగుర్ల గోలుసన్న ఏ గొలుసు గాడు అను వ్యక్తి పైన 2021 వ సంవత్సరం నుండి ఇప్పటివరకూ 10 క్రిమినల్ కేసులు
3) చెంచు దాసరి రామకృష్ణ పైన 2015 వ సంవత్సరం నుండి ఇప్పటివరకూ 9 క్రిమినల్ కేసులు
4) నిమ్మల ఈరన్న పైన ఇప్పటివరకూ 7 క్రిమినల్ కేసులు
5) తోట రాజేష్ పైన ఇప్పటివరకూ 6 క్రిమినల్ కేసులు
6) జయంపు సురేశ్ పైన ఇప్పటి వరకూ 5 క్రిమినల్ కేసులు కలవు.

# గురువుకే పంగనామాలు పెట్టిన రేవంత్ రెడ్డి..

## చిన్నారెడ్డికి టికెట్ ఇచ్చినట్టే ఇచ్చి మొండిచెయ్యి!

ఎ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తన గురువుకే పంగనామాలు పెట్టారు. తొలి జాబితాలో చిన్నారెడ్డికి వనపర్తి నియోజకవర్గం టికెట్ ఇచ్చినట్టే ఇచ్చి ఇప్పుడు మొండిచెయ్యి చూపారుసోమవారం 16 మంది అభ్యర్థులతో మూడో జాబితాను కాంగ్రెస్ అధిష్ఠానం విడుదల చేసింది. ఇందులో వనపర్తి నియోజకవర్గం నుంచి జిల్లేల చిన్నారెడ్డి పేరును తొలిగించి, తుడి మేఘారెడ్డికి కేటాయించింది. బోథ్ టికెట్‌ను మొదట వెన్నెల అశోక్‌కు కేటాయించగా, తాజాగా ఆ స్థానాన్ని ఆదె గజేందర్‌కు కేటాయించింది.

తుంగతుర్తి, సూర్యాపేట, మిర్యాలగూడతోపాటు చార్మినార్ స్థానాలకు అభ్యర్థులకు ప్రకటించకుండా కాంగ్రెస్ పెండింగ్‌లోనే పెట్టింది. చెన్నూరులో నాలుగు రోజుల క్రితం పార్టీలో చేరిన వివేక్‌కు టికెట్ ఇచ్చి స్థానికంగా పార్టీని నమ్ముకుని ఉన్న బోడ జనార్దన్, రాజా రమేశ్, రాజా రవి, రామిండ్ల రాధికను నిరాశ పర్చారు.



బాన్సువాడలో కొత్తగా పార్టీలో చేరిన ఏనుగు రవీందర్‌రెడ్డికి టికెట్ ఇవ్వడంతో కాసుల బాలరాజుకు నిరాశే మిగిలింది. పటాన్‌చెరులో ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన నీలం మధుకు టికెట్ కేటాయించి, కాటా శ్రీనివాస్‌కు అన్యాయం చేశారు.సత్తుపల్లి టికెట్ మట్టా దయానంద్ భార్య మట్టా రాగమయికి ఇచ్చి, ఓయూ విద్యార్థి నేత మానవతారాయ్‌కు మొండిచేయి చూపించారు. రేవంత్‌రెడ్డి కామారెడ్డి నుంచి పోటీకి దిగుతుండటంతో షబ్బీర్‌అలీకి నిజామాబాద్ అర్బన్ కేటాయించారు. నర్సాపూర్ కాంగ్రెస్ టికెట్‌పై ఆశలు పెంచుకున్న గాలి అనిల్‌కుమార్‌కు టికెట్ దక్కకపోవడంతో ఇండిపెండెంట్‌గా పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్టు తెలుస్తున్నది.

# భోథ్ కాంగ్రెస్ అభ్యర్థి వన్నెల అశోక్ ను మార్పు చేస్తే ఖబర్దార్

- నేరడిగొండ మండల వ్యాప్తంగా ఆందోళన
- కాంగ్రెస్ కు ఆదివాసులు దూరం కావాల్సిందేనా..?
- కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎరడ్ల చంద్రశేఖర్



నేరడిగొండ, భోథ్ నియోజవర్గ అభ్యర్థి వన్నెల అశోక్ ను మార్చినట్లయితే నేరడిగొండమండల వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎరడ్ల చంద్రశేఖర్ తెలిపారు. సోమవారం మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న ఆదివాసు లను అవమానము చేస్తామని అంటే ఆదివాసీలు చూస్తూ ఊరుకోరు. మండల నాయకులు ఊరుకోరు. మీరు నిర్ణయం తీసుకోండి. ఆదివాసుల అగ్రహానికి గురి చేసుకుంటారా..? ఎందుకు మాఆదివాసీ తెగలను, మండల నాయకులను అవమానం పరుస్తున్నారో చెప్పాలి. వెంటనే కాంగ్రెస్ పార్టీ ప్రకటన చేయకుంటే మండలంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అడ్డుకుంటాం.తప్ప కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ప్రచారం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు బోథ్ లొ ఆదివాసీ లకే బి ఫామ్ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ తరుపున డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో ఆదివాసీ మండల నాయకులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయండి

అన్నభావు సాఠే అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు



ఇంద్రవెల్లి,: ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ తక్షణమే చట్టబద్ధత కల్పించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఈనెల 11న తలపెట్టిన మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని అన్నాబావు సాఠే అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కాంబ్లే ఉద్ధవ్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట సభకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఈ సభ హైదరాబాద్లోని పరేడ్ గ్రౌండ్లో ఉంటుందని తెలిపారు. ఈ సభకు దేశ ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నట్లు పేర్కొన్నారు. కావున రాష్ట్ర నిలుమూలల నుండి మాదిగ ఉపకులాలు, ప్రజలు, ప్రజాస్వామికవాదులు విద్యార్థులు, మేధావులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కాంబ్లే బాలాజీ మాదిగ, దాసరి రాంప్రసాద్,అన్నాబావు సాఠే అసోసియేషన్ మండల అధ్యక్షుడు కాంబ్లే బాలరాజ్, ఎమ్మార్పీఎస్ నాయకులు మాధవ్, రొడ్డ నర్సయ్య, అందారే సాహెబ్ రావ్, ప్రహ్లాద్ తదితరులు పాల్గొన్నారు.

# రిటర్నింగ్ కార్యాలయంలో నమోదైన తొలి నామినేషన్




బోథ్, బోథ్ నియోజకవర్గ రిటర్నింగ్ కార్యాలయంలో సోమవారం తొలి నామినేషన్ దాఖలు అయినట్లు బోథ్ నియోజకవర్గ ఎన్నికల అధికారి చాహత్ బాజ్పాయి తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ తమ పూర్తి వివరాలతో కూడిన నామినేషన్ పత్రాలను అందజేసారని తెలిపారు.

# సంపాదకీయం

## ప్రపంచకప్పు ఎంతో దూరం లేదు !

ప్రపంచ కప్ కొట్టడానికి కొద్ది రూరంలో టీమిండియా ఉంది. ఈ దూకుడు ఇలాగే కొనసాగితే విజయం మనదే. కప్పు మనదే అన్న రీతిలో ఆట సాగుతోంది. ఇకపోతే కోల్‌కతా ఈడెన్ గార్డెన్‌లో జరిగిన భారత్, సౌతాఫ్రికా మ్యాచ్‌లో ఎన్నో విశేషాలు ఉన్నాయి. ఎన్నో రికార్డులు ఉన్నాయి. ఈ మ్యాచ్‌లో సెంచరీ చేసి కోహ్లి తన బర్త్‌డే గిఫ్ట్ ఇవ్వడంతో పాటు సచిన్ రికార్డును సమం చేశాడు. ఇప్పటి వరకు తమకు తిరుగలేదన్న విధంగా అత్యధిక పరుగులతో దూసుకుపోతున్న సౌతాఫ్రికా భారత్ ముందు చిత్తుగా ఓడింది. కేవలం 83 పరుగలకు కుప్పకూలింది. వరుస విజయాలతో భారత్ టాప్‌లో నిలిచింది. అన్నింటికి మించి సచిన్ తెందుల్కర్.. క్రికెట్ దేవుడిగా పేరు. దేశంలో ఆటకు ఆదరణ పెంచినా.. తన ఆటతో క్రికెట్‌కే వన్నె తెచ్చినా.. అతనికే చెల్లింది. వందల మ్యాచ్‌లు.. వేల పరుగులు.. లెక్కలేనన్ని రికార్డులు. ప్రపంచ క్రికెట్లో టీమ్‌ఇండియా ఎదుగుదలలో అతడి పాత్ర అమూల్యం. సచిన్ లాంటి ఆటగాడు మరొకరు వస్తారా అన్న ప్రశ్నకు అప్పట్లో సమాధానం.. అప్పటికే ఓ 20 ఏళ్ల కుర్రాడు జట్టులోకి వచ్చాడు. సచిన్‌తో ఆడాడు. అద్భుత ప్రదర్శనతో అదరగొట్టాడు. అలుపన్నది లేకుండా పరుగుల వేట సాగిస్తున్నాడు. రన్ మెషిన్‌గా పేరు తెచ్చుకున్నాడు. చరిత్ర తిరగరాస్తున్నాడు.



అతనే.. విరాట్ కోహ్లి. పరుగుల ఆకలి తీరని కింగ్ కోహ్లి. ఇప్పుడు వన్డేల్లో అత్యధిక సెంచరీల రికార్డులో సచిన్ సరసన చేరాడు. తన పుట్టినరోజు నాడు అభిమాను లకు చిరస్మరణీయ కానుకనిచ్చాడు. సచిన్ తర్వాత ఎవరూ అంటూ ఎదురు చూసిన కోట్లాది మంది అభిమానుల నిరీక్షణకు ఫలితంగా కోహ్లి రూపంలో వీరుడొచ్చాడు. ఒక్కో మ్యాచ్‌తో మెరుగవుతూ.. రికార్డుల దుమ్ము దులుపుతూ.. భారత క్రికెట్‌పై తనదైన ముద్ర వేశాడు. ఇప్పుడు వన్డేల్లో అత్యధిక శతకాలు చేసిన ఆటగాడిగా సచిన్ సరసన చేరాడు. ఎక్కడైతే తొలి వన్డే శతకంతో తన చరిత్రకు నాంది పలికాడో ఇప్పుడు అక్కడే 49వ సెంచరీతో సగర్వంగా నిలబడ్డాడు. 2009లో శ్రీలంకపై ఈడెన్ గార్డెన్స్‌లోనే కోహ్లి తొలి వన్డే సెంచరీ అందుకున్నాడు.

సుదీర్ఘ చరిత్ర కలిగిన వన్డే క్రికెట్లో ఇప్పటివరకూ కేవలం సచిన్, కోహ్లి మాత్రమే 35 శతకాలకు పైగా నమోదు చేశారంటే ఇది ఎంత గొప్ప ఘనతో అర్థం చేసుకోవచ్చు. సచిన్ సెంచరీలు చేసిన 49 మ్యాచ్‌లకు గాను భారత్ 33 గెలిచింది. కోహ్లి 40 శతకాలు టీమ్‌ఇండియా విజయాలు సాధించిన మ్యాచ్‌ల్లో వచ్చినవే. కోహ్లి 19 అజేయ సెంచరీలు నమోదు చేశాడు. విదేశాల్లోనూ ఉత్తమ రికార్డు అతని సొంతం. స్వదేశంలో 23 శతకాలు చేసిన కోహ్లి విదేశాల్లో 26 సెంచరీలు ఖాతాలో వేసుకోవడం విశేషం. వన్డేల్లో సచిన్‌ను దాటి అత్యధిక సెంచరీలు చేసిన బ్యాటర్‌గా త్వరలోనే కోహ్లి నిలవబోతున్నాడు. కానీ అన్ని ఫార్మాట్లలో కలిపి సచిన్ సాధించిన 100 సెంచరీల రికార్డుకు కోహ్లి (79) ఇంకా దూరంలోనే ఉన్నాడు. ఆ రికార్డును చేరుకోవాలంటే కోహ్లి అసామాన్య ప్రదర్శనను కొనసాగించా ల్సిందే. ఇకపోతే ప్రపంచకప్‌లో భారత్ అప్రతిహతంగా ముందుకు సాగుతోంది. వేరే జట్లపై పులుల్లా విరుచుకుపడ్డ వాళ్లు కూడా మనోళ్ల ముందుకొచ్చేసరికి పిల్లులైపోతున్నారు.

ఇప్పటివరకు తనకు తిరుగులేదనుకుంటూ సాగిన సౌతాఫ్రికా భారత్ ముందు పిల్లిలా తలవంచక తప్పలేదు. ఈ టోర్నీలో భారత్ అన్ని టీమ్‌లను దునుమాడేసింది. మొత్తం 8 మ్యాచ్‌లోల్లోనూ విజయం సాధించింది. ప్రపంచకప్ చరిత్రలోనే అత్యధిక స్కోరు.. మొత్తంగా టోర్నీలో నాలుగు 350 స్కోర్లు సాధించిన సఫారీ జట్టు.. ఆదివారం ఈడెన్ గార్డెన్స్‌లో చేసిన పరుగులు 83. అదే పిచ్ మీద భారత్ స్కోరు 326. బ్యాటింగ్ చాలా కష్టమైన పిచ్ అయినా సరే.. భారత బ్యాటర్ల పట్టుదలకు తలొంచుతోంది. కానీ మన బౌలర్లు బంతి అందుకోగానే వాళ్లకు సెల్యూట్ చేస్తోంది.

ఈడెన్‌లోనూ అదే జరిగింది. పుట్టిన రోజు నాడు కోరుకున్నట్లే కోహ్లి సెంచరీ కొట్టిన వేళ.. మిగతా ఆటగాళ్లూ సమష్టిగా సత్తా చాటడంతో భారత్ ఖాతాలో మరో భారీ విజయం! దాంతో పాటే పాయింట్ల పట్టికలో అగ్రస్థానమూ మనదే అయ్యింది. ఇప్పటికే సెమీస్ చేరిన రోహిత్‌సేన.. మరో సెమీస్ జట్టు దక్షిణాఫ్రికాను ఆదివారం ఏకంగా 243 పరుగుల తేడాతో మట్టికరిపించి పాయింట్ల పట్టికలో అగ్రస్థానాన్ని ఖరారు చేసుకుంది. భారత్ మొదట బ్యాటింగ్ చేస్తే ప్రత్యర్థికి సవాలు విసిరే లక్ష్యాన్ని నిర్దేశించడం... అనంతరం బౌలర్లు చెలరేగిపోయి ప్రత్యర్థిని కుప్పకూల్చడం.. ఈ ప్రపంచకప్‌లో చాలా మ్యాచ్‌ల్లో ఇదే వరస! భీకరమైన బ్యాటింగ్ లైనప్ ఉన్న దక్షిణాఫ్రికా అయినా భారత బౌలర్లకు ఎదురు నిలుస్తుందేమో అనుకుంటే.. పేలవంగా ఆడి ఛేదనలో చిత్తయిపోయింది. బ్యాటర్లలో పట్టుదల ఉంటే ఎలాంటి పిచ్ మీదైనా భారీ స్కోరు సాధించవచ్చని భారత్ రుజువు చేసింది. రోహిత్ మరోసారి పవర్‌ప్లేలో చెలరేగాడు. ఆ తర్వాత కోహ్లి ఇన్నింగ్స్‌కు ఇరుసులా మారి చివరిదాకా జట్టును నడిపించాడు. మధ్య ఓవర్లలో శ్రేయస్ అతడికి చక్కటి సహకారమందిస్తే.. చివర్లో సూర్యకుమార్, జడేజా ఇన్నింగ్స్‌కు మెరుపు ముగింపునిచ్చారు

ఈడెన్ పిచ్ ఇటీవల నెమ్మదించిన నేపథ్యంలో రోహిత్ ఆచితూచి ఆడతాడేమో అనుకుంటే.. అతను మాత్రం తనదైన శైలిలో చెలరేగి పోయాడు. టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన భారత్‌కు అతను మెరుపు ఆరంభాన్నిచ్చాడు. మొత్తంగా ఈ ప్రపం కప్‌లో ఇప్పటి వరకు భారత్ తిరుగులేని ఆధిపత్యాన్ని సాధించింది. ఈ దూకుడు ఇకముందు కూడా కొనసాగితే రోహిత్ శర్మ సారథ్యంలో ప్రపంప కప్ సాధించడం ఎంతో దూరం లేదనిపిస్తోంది.

# హాట్ టాపిక్‌గా కామారెడ్డి సీటు

- కెసిఆర్ పోటీతో సర్వత్రా ఆసక్తి
- రాష్ట్రం యావత్తూ రెండోసీటుపై ఉత్కంఠ
- రేవంత్ తదితరులు రంగంలోకి రావడంతో మరింత జోష్



కామారెడ్డి,నవంబర్6 రాష్ట్ర రాజకీయాల్లో కామారెడ్డి సీటు ఇప్పుడు హాట్ టాపిక్‌మారింది. ఇక్కడి నుంచి కెసిఆర్ పోటీ చేయడమే ఇందుకు కారణం. దీంతో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కూడా ప్రధానంగా అందిర దృష్టిని ఆకర్షిస్తోంది. ఇకపోతే కెసిఆర్‌పై పోటీ చేసేందుకు ప్రధాన పార్టీల ముఖ్య నేతలు ఇక్కడి నుంచి పోటీకి సై అంటుండగా, తమ డిమాండ్ల సాధన కోసం ప్రయత్నిస్తున్న వివిధ వర్గాలు సైతం కామారెడ్డి వైపు చూస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఇక్కడి నుంచి బీఆర్ఎస్ తరఫున సీఎం కేసీఆర్ బరిలో నిలువనుండగా, తాజాగా కాంగ్రెస్ తరఫున ఇక్కడి నుంచి రేవంత్ రెడ్డి పోటీ చేస్తారనే ప్రచారం జరుగు తోంది. కేసీఆర్‌ను కట్టడిచేయడానికి ఇక్కడ రేవంత్ రెడ్డిని పోటీకి దింపాలని అధిష్టానవర్గం భావిస్తుందనే ప్రచారం జరుగు తోంది. అధిష్టానం ఆదేశిస్తే తాను పోటీకి సిద్ధమని రేవంత్ రెడ్డి సైతం పేర్కొన్నారు. అలాగే గజ్వేల్ నుంచి కెసిఆర్‌పై ఈటెల రాజేందర్ పోటీకి దిగారు. మరోవైపు గజ్వేల్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న సీఎం కేసీఆర్.. అక్కడ కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉండరనే అపవాదు ఉంది. దీనినే ప్రతిపక్ష లీడర్లు ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. కేసీఆర్ ఒకవేళ రెండుచోట్ల గెలిచి కామారెడ్డి సీటును వదులుకుంటే ఉప ఎన్నికల తలనొప్పి తప్పదని చెప్తున్నారు. మొత్తంగా ఇప్పుడు తెలంగాణలో ఈ రెండు సీట్లు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ముఖ్యంగా ఇప్పుడు కామారెడ్డి అన్నది అందరి దృష్టిలో చర్చగా మారింది.

కెసిఆర్ ఇక్కడి నుంచి ఎందుకు పోటీ చేస్తున్నారన్నదానికి నేటికీ సమాధానం లేదు. కాంగ్రెస్ అధికారమే లక్ష్యంగా పావులు కదుపుతున్న క్రమంలో మారిన సమీకరణల నేపథ్యంలో రేవంత్ ఇక్కడి నుంచి పోటీ చేయబోతు న్నారు. ఇక్కడ అఏన నామినేషన్ వేయబోతున్నారు. అదేరోజు కాంగ్రెస్ భారీ

బహిరంగ సభ నిర్వహించ బోతున్నది. అలాగే కర్నాటక సిఎం సిద్దరామయ్య హాజరవుతున్నారు. ఇకపోతే కామారెడ్డి నుంచి ప్రజాశాంతి పార్టీ చీఫ్ కేఏ పాల్?కూడా పోటీకి సై అంటున్నారు. కామరెడ్డి మాస్టర్ ప్లాన్ బాధిత రైతులు కేసీఆర్ పై వంద నామినేషన్లు వేస్తామని ఇటీవల ప్రకటించారు. రాజకీయ పార్టీలే కాకుండా వివిధ సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న వారు సైతం ఇక్కడి నుంచి బరిలో నిలుస్తామని ప్రకటించారు.ఈ క్రమంలో కామరెడ్డిని బిఆర్ఎస్ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అలాగే ఉమ్మడి నిజామాబాద్ ఇప్పుడా పార్టీకి ప్రతిష్టాత్మక రణక్షేత్రంగా మారింది. దీంతో కెసిఆర్ ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో రెండుసార్లు పర్యటించారు. కెటిఆర్ కూడా పర్యటించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి నుంచి బరిలో దిగిన సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలనే లక్ష్యంతో మంత్రి కేటీఆర్ చెమటోడుస్తున్నారు.

ఈసారి కాంగ్రెస్ నుంచి గట్టి పోటీ ఉండడం, ఇక్కడ సీఎం ఓడిపోతే బీఆర్ఎస్ పరువు పోతుందనే భయంతో తన సొంత నియోజకవర్గం సిరిసిల్ల కన్నా కామారెడ్డిపైనే కేటీఆర్ ఎక్కువ ఫోకస్ పెడ్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే గంప గోవర్ధన్, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి లాంటి కీలక నేతలు ఉన్నప్పటికీ కామారెడ్డి బీఆర్ఎస్ పార్టీ వ్యవహారాలన్నింటినీ కేటీఆర్ తన చేతుల్లోకి తీసుకుని నడిపిస్తున్నారు. ఇప్పటికే ప్రతి 100 మంది ఓటర్లకు ఒక ఇన్‌చార్జిని నియమించిన ఆయన.. ప్రచార, బూత్, గ్రామ, మండల కమిటీలు సమన్వయంతో పనిచేసేలా నేతలకు దిశానిర్దేశం చేస్తున్నారు. అసంతృప్తులను పిలిపించుకొని మాట్లాడుతున్నారు. నియోజకవర్గంలోని ప్రముఖు లతో వరుసగా భేటీ అవుతున్నారు. కామారెడ్డి మాస్టర్ పఎ÷-లాన్ బాధిత రైతు కమిటీ ప్రతినిధులతోనూ ఇటీవల చర్చలు జరిపి మాస్టర్ ప్లాన్ రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. మండలాల వారీగా రివ్యూలు, ఆకస్మిక పర్యటనలు చేస్తున్నారు. తాను ఈసారి గజ్వేల్‌తో పాటు కామారెడ్డిలోనూ పోటీచేస్తానని ఆగస్టు 21న సీఎం కేసీఆర్‌ప్రకటించారు. అప్పటి నుంచి కామారెడ్డి వ్యవహారాలన్నింటినీ కేటీఆరే పర్యవేక్షిస్తున్నారు. అన్ని నియోజకవర్గాలకు పార్టీ ఇన్‌చార్జిలను ప్రకటించగా కామారెడ్డి బాధ్యతల్ని మంత్రి కేటీఆర్ తీసుకున్నారు. నియోజకవర్గంలో తరుచూ పర్యటిస్తూ స్థానిక నేతల్ని సమన్వయం చేసుకుంటూ గెలుపు కోసం వ్యూహాలు రచిస్తున్నారు. అక్టోబర్ 7న నియోజకవర్గ కేంద్రంలో పార్టీ శ్రేణులతో భారీ బహిరంగ సభ నిర్వహించారు. యుద్ధ నియోజకవర్గ స్థాయిలో సమన్వయ కమిటీ నియమాకాన్ని చేపట్టారు. అసంతృప్తులతో మీటింగ్ పెట్టి బుజ్జగించడంతో పాటు స్థానికంగా బీజేపీ, కాంగ్రెస్‌ల నుంచి చేరికలను పెంచేశారు. మండలాలు, టౌన్‌కు చెందిన ముఖ్య నేతలను హైదరాబాద్‌పిలిపించుకొని రివ్యూ చేశారు. గత ఎన్నికల్లో బూత్‌ల వారీగా వచ్చిన ఓట్ల వివరాలు తెప్పించుకొని ఇన్‌చార్జిలకు కొత్త టార్గెట్లు ఇచ్చారు. ఎక్కువ ఓట్లు సాధించడం ఎలాగో సూచనలు ఇచ్చారు. తాజాగా కామారెడ్డి నియోజకవర్గంలో పర్యటించి, మండలాల వారీగా సభలు ఏర్పాటు చేశారు.

మాచారెడ్డి, కామారెడ్డి, భిక్కనూ సభల్లో పాల్గొన్న కేటీఆర్.. శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. అధికార పార్టీపై వివిధ వర్గాల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. ముఖ్యంగా కామారెడ్డి మాస్టర్ ప్లాన్‌కువ్యతిరేకంగా తొమ్మిది గ్రామాల రైతులు రోజుల తరబడి ఉద్యమించారు. ఈ పోరాటంతో కేసీఆర్ ప్రభుత్వం దిగొచ్చింది. ప్లాన్ రద్దు చేస్తున్నట్లు మున్సిపాల్టీలో తీర్మానం కూడా చేయించింది. ఆందోళన కారులకు ఇది తాత్కాలిక ఉపశమనం మాత్రమే కావడంతో మరోసారి రైతు ఐక్య కార్యచరణ కమిటీ ప్రతినిధులు రంగంలోకి దిగారు. రద్దుపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని, లేదంటే తమ తరపున వంద మందితో నామినేషన్లు వేయిస్తామని హెచ్చరించారు. దీంతో కేటీఆర్ ఈ కమిటీ ప్రతినిధులను హైదరాబాద్‌కు పిలిపించుకొని మాట్లాడారు. ప్లాన్ రద్దుచేస్తామని హామీ ఇచ్చారు. కానీ, ఇలాంటి హామీలను రైతులు ఎంతవరకు నమ్ముతారనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది.

# ఇసుక,మద్యం ఆదాయాలపై వివరాలు సమర్పించాలి

## చంద్రబాబు , జగన్ పాలనలో ఆదాయాలను వెల్లడించాలి - అవినీతికి పాల్పడివుంటే ఖచ్చింతంగా ప్రజలకు తెలియాలి

అమరావతి,నవంబర్6: జగన్ అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్లు పూర్తయిన తర్వాత ఇప్పుడు మద్యం, ఇసుకకు సంబంధించి చంద్రబాబుపై కేసులు పెట్టడం అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఇప్పటికే స్కిల్ కేసుతో పాటు పలు కేసులను నమోదు చేశారు. తాజాగా ఈ కేసుతో మరిన్ని కేసులకు రంగం సిద్ధం అవుతున్నట్లుగానే ఉంది.చంద్రబాబు హయాంలో అవినీతి జరిగి ఉంటే ఆ విషయం గుర్తించి, కేసులు పెట్టడానికి ఎందుకు ఇంతకాలం వేచి చూశారన్నదే ప్రశ్న. సంబంధిత అధికారులకు ఇంతకాలం ఎందుకు పట్టించుకోలేదన్నది మరో ప్రశ్న. అవినీతికి సంబంధించిన సమాచారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చిందని చెప్పడానికి కూడా లేదు. ఇసుకపై ఫిర్యాదు చేసిన వెంకటరెడ్డి చాలా కాలం నుంచి గనుల శాఖ డైరెక్టర్‌గా ఉన్నారు. ఈ అధికారులు ఇంత కాలం ఏం చేశారన్న ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలి. ఒకవేళ ఆనాడు చంద్రబాబు విధానాలు తప్పయితే అధికారులు ఎందుకు నోరు మెదపలేదన్నది కూడా ప్రశ్నే.ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో ఏడాది నుంచి ఇసుకను ఎవరు తవ్వుకుంటున్నారో తెలియదు. టర్న్ కీ కాంట్రాక్ట్



కాలపరిమితి ఎప్పుడో ముగిసింది. అయినా ఇసుక తవ్వకాలు యథేచ్ఛగా సాగిపోతున్నాయి.

ఉచిత ఇసుక విధానం అమలు చేసిన చంద్రబాబుపైనే కేసులు పెట్టగలిగినప్పుడు రేపు ప్రభుత్వం మారితే..జగన్‌రెడ్డిపై ఎన్ని కేసులు పెట్టవచ్చున్న ఆలోచనలో కొత్త ప్రభుత్వం తప్పకుండా ఉంటుంది. ఇక ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం అమ్ముతున్న నాసిరకం మద్యం వ్యవహారంలో తాడేపల్లి ప్యాలెస్‌కు ప్రతి నెలా ముడుపులు అందుతున్నాయని టిడిపి,బిజెపిలు బాహాటంగానే ఆరోపిస్తున్నాయి. ఇకపోతే జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సీఐడీ అధికారులు తెలుగుదేశం పార్టీకి చెందిన అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, ధూళిపాళ్ల నరేంద్ర తదితరులపై అవినీతి కేసులు పెట్టి వారిని జైలుకు పంపారు. మూడేళ్లుగా ఈ తంతు జరుగుతోంది. కానీ, సీఐడీ అధికారులు ఇంతవరకు ఒక్క కేసులో కూడా చార్జిషీటు దాఖలు చేయలేదు. వ్యక్తులను అరెస్టు చేసి జైలుకు పంపించే విషయంలో చూపుతున్న ఆసక్తిని ఆ తర్వాత దర్యాప్తు విషయంలో మాత్రం చూపడంలేదు. తాము టార్గెట్‌గా చేసుకున్న వ్యక్తులు జైలుకు వెళ్లడమే వారి లక్ష్యంగా కనిపిస్తోంది. సీఐడీ కేసులు పెట్టగానే నిందితులను రిమాండ్‌కు పంపడం సమర్థనీయం అవునా కాదా అన్నది చర్చించాలి. చంద్రబాబు నిజంగా తప్పు చేసి ఉంటే ఇంఎంతకాలమైనా ఎందుకు కేసులు పెట్టకుండా ఆలస్యం చేశారన్నదానికి సమాధానం ఇచ్చుకోవాలి. ఎపిలో మద్యం ధరలు, ఇసుక రేట్లు, కరెంటు చార్జీలు భారీగా పెంచి దోచుకుంటున్నారని విపక్ష పార్టీలు ఆరోపిస్తున్నా కనీసం పట్టించుకోవడం లేదు. చంద్రబాబు అవినీతికి పాల్పడ్డారని గుర్తించవుంటే కేసులు పెట్టడంలో తప్పులేదు. అవినీతికి పాల్పడి వుంటే నిగ్గతీయాల్సిందే. చంద్రబాబుపై తాజాగా నమోదు చేసిన ఇసుక కేసులో పదివేల కోట్లు దోపిడీ జరిగిపోయిందని అంటున్నారు.

# మిజోరం, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో నేడు ఎన్నికలు

## మిజోరంలో ఒకే దశలో ఎన్నికల నిర్వహణ - ఛత్తీస్‌ఘడ్‌లో తొలివిడత 20 స్థానాల్లో పోలింగ్

న్యూఢిల్లీ,నవంబర్6 మిజోరం, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో తొలి విడత ఎన్నికల ప్రచారానికి తెరపడింది. మిజోరంలోని మొత్తం 40 అసెంబ్లీ స్థానాలతోపాటు ఛత్తీస్‌గఢ్‌లోని 20స్థానాలకు మొదట విడతలో నవంబర్ 7వ తేదీ మంగళవారం పోలింగ్ జరగనుంది. మంగళవారం పోలింగ్ జరగనున్న ప్రాంతాల్లో ప్రచారానికి తెరపడింది. నవంబర్ 7న రెండు రాష్ట్రాల్లో కలిపి మొత్తంగా 60 అసెంబ్లీ స్థానాల్లో జరగనున్న పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తయ్యాయి. మిజోరం అసెంబ్లీ గడువు డిసెంబర్ 17న ముగుస్తుండగా.. ఛత్తీస్‌గఢ్ శాసనసభ గడువు జనవరి 3, 2024తో ముగియనుంది. ఆలోపే ఈ రెండు రాష్ట్రాలతోపాటు తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్ ఎన్నికలు పూర్తవనున్నాయి. డిసెంబర్ 3న ఐదు రాష్ట్రాల ఎన్నికల లెక్కింపు ఉంటుంది.

ఛత్తీస్‌గఢ్‌లో మొత్తం 90 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. తొలివిడతలో నవంబర్ 7న 20 స్థానాల్లో ఎన్నికలు జరగనున్నాయి. మిగతా 70 స్థానాలకు నవంబర్ 17న మరోవిడతలో నిర్వహించ నున్నారు. ప్రస్తుతం జరుగుతోన్న 20 స్థానాల్లో ఎక్కువగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లోనే ఉన్నాయి. దీంతో ఇక్కడ కేంద్ర ఎన్నికల సంఘం కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసింది. తొలివిడత ఎన్నికలకు కొన్ని గంటల ముందే కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోను విడుదల చేసింది. ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ అగ్రనాయకులు జోరుగా ప్రచారం చేశారు. ప్రధాని మోదీ ఛత్తీస్‌గఢ్‌లోని డోంగార్‌గఢ్‌లో ఉన్న బమ్లేశ్వరీ అమ్మవారి దేవాలయంతోపాటు చంద్రగిరిలో జైన్ మందిర్‌ను దర్శించుకు న్నారు. అక్కడ ఆచార్య శ్రీ 108 విద్యాసాగర్ జీ మహరాజ్ ఆశీస్సులు తీసుకున్నట్లు ప్రధాని మోదీ సోషల్ మీడియాలో చెప్పారు. మిజోరంలో 40 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. 8.57లక్షల మంది ఓటర్లు ఉన్నారు. మొత్తం 174 మంది ఎన్నిక బరిలో నిలిచారు. అధికార మిజో నేషనల్ ఫ్రంట్ (ఎంఎన్ఎఫ్), జోరం పీపుల్స్ మూమెంట్, కాంగ్రెస్ పూర్తిస్థాయిలో అభ్యర్థులను రంగంలో దించాయి. బీజేపీ మాత్రం 23 మందిని, ఆమ్ ఆద్మీ పార్టీ నలుగురిని పోటీలో నిలిపాయి. ఐదేళ్ల క్రితం చేజారిన అధికారాన్ని దక్కించుకోవాలని కాంగ్రెస్ వ్యూహాత్మకంగా ముందుకెళ్తోంది. రాహుల్ గాంధీ వంటి అగ్రనేతలు మిజోరంలో ప్రచారం చేశారు. అక్టోబర్ 30న మిజోరంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటించాల్సి ఉన్నప్పటికీ ఆకస్మికంగా అది రద్దయ్యింది. మిజోరంలో పోలింగ్ విధుల్లో ఉన్న ప్రభుత్వ అధికారులకు పోస్టల్ బ్యాలెట్‌తోపాటు వయోవృద్ధులు, దివ్యాంగులకు ఇంటినుంచే ఓటు వేసేందుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. ఇలా 2 వేల 59 మంది వృద్ధులు, దివ్యాంగులు, 8 వేల 526 మంది ప్రభుత్వ ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

# రేవంత్ రెడ్డిపై వైఎస్ షర్మిల కీలక వ్యాఖ్యలు





హైదరాబాద్: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిపై వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కీలక వ్యాఖ్యలు చేశారు. రేవంత్ దోషి అని సుప్రీంకోర్టే తేల్చిందన్నారు.సుప్రీంకోర్టులో కేసు కొట్టేయాలని రేవంత్ రెడ్డి పిటిషన్ వేయగా..వీళ్లు దోషులే అని న్యాయస్థానం చెప్పిందన్నారు. ఆయనపై కేసు కొట్టేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించిన విషయం గుర్తుంచుకోవాలన్నారు.అన్ని పార్టీల్లో దొంగలుంటారని.. కానీ దొంగలు ముఖ్యమంత్రి కాకూడదని షర్మిల పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో దొంగలకు ఓటు వేయొద్దని సూచించారు. రేవంత్ రెడ్డిని.. రేటెంతరెడ్డి అంటున్నారని విమర్శలు గుప్పించారు. ప్రజల కోసమే తెలంగాణ ఎన్నికల్లో పాల్గొనకుండా ఉన్నామని ఆమె స్పష్టం చేశారు. ఏ పదవి కోసమే.. ఎవరో తమకు కిరీటాలు పెట్టాలని కోరుకోవడం లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు పార్టీకి ఓటు వేయవద్దని, తెలంగాణలో ప్రభుత్వం మారాలని తాము కోరుకుంటున్నట్లు తెలిపారు.




## ఆ కంపెనీల ఆదాయ వ్యయాలు అధికం

డెబ్బై గంటల పని వారాలపై ఇటీవల తీవ్రంగా చర్చలు జరుగుతున్నాయి. ఉద్యోగులు ఎన్నిగంటలు పనిచేసినా కొన్ని కంపెనీల్లో ఉత్పాదకత పెరుగుతోంది. మరొకొన్నింటిలో తక్కువగా ఉంటుంది.


కంపెనీ ఉద్యోగికి చేసే ఖర్చు, ఆ ఉద్యోగి సంస్థకు చేకూర్చే ఆదాయాన్ని ఆధారంగా చేసుకుని కొన్ని సంస్థలు చేసిన సర్వేలు ఆసక్తికర విషయాలను వెల్లడించాయి. ఆ వివరాల ప్రకారం..గత ఐదేళ్లలో కంపెనీలకు వచ్చే మొత్తం రాబడిలో సిబ్బంది ఖర్చు ఎక్కువగా ఉన్నప్పటికీ క్రమంగా పెరుగుతోంది. అయితే 2019లో రూ.1.46 కోట్లుగా ఉన్న టాప్ 500 లిస్టెడ్ కంపెనీల రాబడి 36% పెరిగి 2023లో దాదాపు రూ.2 కోట్లకు చేరుకుంది. కంపెనీల ఉత్పాదకత పెరుగుతుంది. దాంతోపాటు కొన్ని



సంస్థలు ఉద్యోగులపై చేసే వ్యయం కూడా అధికమవుతుంది. దాదాపు కంపెనీల వ్యయంలో 10శాతం ఉద్యోగుల జీతాలకు కేటాయిస్తున్నాయి.

## ఎలాన్ మస్క్ X కంపెనీ నుంచి కొత్త ఏఐ టూల్..

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో ఒక బ్రాంచ్ అయిన జనరేటివ్ ప్రపంచాన్ని మార్చగల సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఇది టెక్స్ట్, ఇమేజ్‌లు, మ్యూజిక్, కోడ్ వంటి కొత్త కంటెంట్‌ను క్రియేట్ చేయగలదు. కొత్త డ్రగ్స్, ఆర్ట్ క్రియేట్ చేయడం కూడా దీనికి సాధ్యమవుతుంది. ఇప్పుడు ఓపెన్‌ఏఐ చాట్‌జీపీటీ, గూగుల్ బార్డ్, మెటా %ూశ్రీఖఝ% 2 వంటి ప్లాట్‌ఫామ్‌లు యూజర్లతో నేచురల్ లాంగ్వేజ్‌లో సంభాషించగల చాట్‌బాట్లను అందిస్తున్నాయి. అయితే గ్రోక్ (%+తీశీస%) పేరుతో కొత్త చాట్‌బాట్‌ను డెవలప్ చేస్తోంది ఎలాన్ మస్క్ ఎక్స్ (%శ%) సంస్థకు చెందిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డివిజన్ %ఇూ×%. ఇది కంపెనీ నుంచి రానున్న ఫస్ట్ ఏఐ ప్రొడక్ట్ కావడంతో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. **అందుబాటులోకి కొత్త టూల్స్..** ప్రస్తుతానికి ఈ చాట్‌బాట్ ఎర్లీ టెస్టింగ్ స్టేజ్‌లోనే ఉంది. ఎర్లీ యాక్సెస్ ప్రోగ్రామ్ త్వరలోనే ప్రారంభించే అవకాశం ఉంది. ఆ ప్రోగ్రామ్ లాంచ్ అయ్యిందని తెలుసుకొని, ఈ చాట్‌బాట్‌ను త్వరగా ట్రై చేయడానికి జీమెయిల్ అడ్రస్ అందించవచ్చు. ఎక్స్ ప్రీమియం సబ్‌స్క్రైబర్స్‌కు మాత్రమే గ్రోక్ చాట్‌బాట్ అందుబాటులో ఉండే అవకాశం ఉంది.



**ఇదో హ్యూమరస్ గైడ్..**

గ్రోక్ ఫిక్షనల్ బుక్ "హిచ్‌హైకర్స్ గైడ్ టు ది గెలాక్సీ" నుంచి ప్రేరణ పొందింది, ఈ బుక్ యూనివర్సిటీ చేరుకోవడానికి దారి చూపించే ఒక హ్యూమరస్ గైడ్. గ్రోక్ యూజర్లకు ఎలాంటి ప్రశ్నలకైనా సమాధానమివ్వాలని లక్ష్యంగా పెట్టుకుంది. నెక్స్ట్ ఏ ప్రశ్నలను అడగాలో కూడా సూచిస్తుంది. %శ% ప్రకారం, గ్రోక్ సెన్సాఫ్ హ్యూమర్, రెబలియాస్ స్ట్రీక్ కూడా కలిగి ఉన్నాడు, అంటే ఇతర చాట్‌బాట్‌లు ఆన్సర్ చేయని స్పైసీ క్వశ్చన్లకు కూడా ఇది ఆన్సర్ ఇస్తుంది. %శ% ఏ రకమైన ప్రశ్నలను స్పైసీగా గ్రోక్ పరిగణిస్తుందో చెప్పలేదు. అయితే స్పైసీ అంటే గ్రోక్ రాజకీయాలు, మతం లేదా నైతికతతో కూడిన వివాదాస్పద అంశాల గురించి కూడా ఆన్సర్ చేయగలదేమోనని భావిస్తున్నారు.

**అడ్వాన్స్ ఫీచర్స్..**

గ్రోక్ (గతం ట్విట్టర్)ని యాక్సెస్ చేయగలదు, సంబంధిత. అప్‌డేటెడ్ రెస్పాన్స్‌లు జనరేట్ చేయడానికి ఇది ఎక్స్ ప్లాట్‌ఫామ్ నుంచి రియల్-టైమ్ సమాచారాన్ని ఉపయోగించవచ్చు. ఉదాహరణకు, ఒక యూజర్ తాజా వార్తల గురించి అడిగితే, గ్రోక్ %శ%లో ఇటీవలి ట్వీట్లు, ఆర్టికల్స్ కోసం సెర్చ్ చేయవచ్చు, యూజర్ కోసం వాటిని కలెక్ట్ చేయవచ్చు. అయితే, గ్రోక్ ఇంకా ప్రారంభ బీటా దశలో ఉంది, ఇంకా దీని డెవలప్‌మెంట్ ప్రాసెస్ పూర్తి కాలేదు.

**ఎక్స్ ప్లాన్స్..**


బ్యాక్‌గ్రౌండ్ లేదా అభిప్రాయాలతో సంబంధం లేకుండా ఎవరికైనా శక్తివంతమైన రీసెర్చ్ అసిస్టెంట్‌గా పనిచేయడమే గ్రోక్ లక్ష్యం అని %శ% కంపెనీ తెలిపింది. గ్రోక్ వినియోగదారులకు సమాచారాన్ని కనుగొనడంలో, డేటాను ప్రాసెస్ చేయడంలో, కొత్త ఆలోచనలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించనుంది. ప్రతి ఒక్కరూ ఉపయోగించగల, యాక్సెస్ చేయగల టూల్స్‌నురూపొందించాలనుకుంటున్నట్లు కూడా తెలిపింది.

ముందుగా చెప్పుకున్నట్లు గ్రోక్ ప్రస్తుతం ప్రీమియం/ వెరిఫైడ్ వినియోగదారులకు మాత్రమే అందుబాటులో ఉంటుందని సమాచారం.

ఈ చాట్‌బాట్‌ను యాక్సెస్ చేయడానికి వెయిట్‌లిస్ట్ ఉంది. అంతేకాకుండా, ప్రస్తుతం భారతదేశం వంటి కొన్ని ప్రదేశాలలో గ్రోక్ అందుబాటులో లేదు.

## చట్టవిరుద్ధంగా ట్రేడింగ్ చేసిన ఏఐ బోట్

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాకతో ప్రపంచ ఆలోచనా ధోరణి పూర్తిగా మారిపోయింది. తక్కువ శ్రామిక శక్తితో అధిక ఉత్పాదకతను పెంచుకునేందుకు ఉపయోగపడుతున్నాయి. దాంతో వినియోగదారులు వారి ఆదాయాలను అధికం చేసుకుంటున్నారు. ప్రస్తుతం ఏఐ పరిధిదాటి వ్యవహరిస్తుంది. జీపీటీ-4 ఆధారిత ఏఐని ఉపయోగించి స్టాక్ మార్కెట్‌లో చట్టవిరుద్ధంగా లాభపడవచ్చనే నివేదికలు ఇప్పుడు మరింత ఆందోళన కలిగిస్తుంది. ఓపెన్‌ఏఐ విప్లవాత్మక మోడల్ చాట్‌జీపీటీ అందుబాటులోకి వచ్చినప్పటి నుంచి కృత్రిమ మేధస్సుని చూసే విధానంలో మార్పు వచ్చింది. అభివృద్ధి చెందుతున్న ఈ తరహా సాంకేతికత వల్ల పలు ప్రయోజనాలు ఉన్నప్పటికీ అంతే స్థాయిలో ప్రతికూలతలు కూడా ఉన్నట్లు పరిశ్రమ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.



ఇటీవల యూకేలో నిర్వహించిన ఏఐ సేఫ్టీ సమ్మిట్‌లోని డెమోలో.. ఈ సాంకేతికత ఉపయోగించి చట్టవిరుద్ధమైన ఆర్థిక లావాదేవీలు నిర్వహించవచ్చని తేలింది. అనంతరం తెలివిగా తన తప్పులను సైతం కప్పి పుచ్చుకోగలదని వెలుగులోకి వచ్చింది. ఈ డెమోలో సంస్థకు తెలియకుండా ఏఐ బోట్ స్టాక్స్ ట్రేడింగ్ కోసం నకిలీ సమాచారాన్ని వినియోగించినట్లు బయటపడింది. ఏఐ బోట్ సదరు సంస్థకు చెప్పకుండా స్టాక్‌లను చట్టవిరుద్ధంగా కొనుగోలు చేయడానికి అంతర్గత సమాచారాన్ని ఉపయోగించింది. అయితే ఇన్‌సైడర్ ట్రేడింగ్‌ను ఉపయోగించారా అని బోట్‌ను అడిగినప్పుడు అది వాస్తవాన్ని తిరస్కరించింది. ఈ మేరకు ప్రముఖ మీడియా సంస్థ ఓ నివేదిక విడుదల చేసింది.

స్థానిక ఫ్రాంటియర్ ఏఐ టాస్క్‌ఫోర్స్ ఈ డెమోను ఆవిష్కరించింది. అభివృద్ధి అధునాతన సాంకేతికత ద్వారా జరిగే నష్టాలను ఈ సంస్థ అంచనా వేస్తుంటుంది. ఏఐ భద్రతా విభాగంలో పనిచేసే అపోలో రీసెర్చ్ అనే కంపెనీ ఈ ప్రాజెక్టును చేపట్టింది. తన పరిశోధన ఫలితాలను ఓపెన్‌ఏఐతో పంచుకుంది. స్వయంప్రతిపత్తి, సామర్థ్యం కలిగిన ఏఐలు మానవ జోక్యాన్ని అధిగమించే అవకాశం ఉందని హెచ్చరించింది.



## 27 కి.మీ మైలేజీ.. 5 స్టార్ రేటింగ్.. దీపావళి ఈ మూడు

### బెస్ట్ కార్లను వెంటనే బుక్ చేసుకోండి

ప్రతీ పండుగ సీజన్ లో కొత్త వాహనం కొనుగోలు చేయాలని చాలా మంది అనుకుంటారు. ముఖ్యంగా దీపావళి పండుగ సందర్భంగా చాలా మంది కొత్త వాహనాలు ఇంటికి తెచ్చుకోవాలని ఆశిస్తారు. ఈనేపథ్యంలో కంపెనీలు కూడా కొన్ని ఆఫర్లను ప్రకటిస్తూ ఉంటాయి. అంతేకాకుండా బెస్ట్ కార్లపై తక్కువ ధరను ప్రకటిస్తూ ఉంటాయి. ఈ దీపావళి సందర్భంగా కారు కొనాలనుకునేవారికి మూడు మోడళ్లు అత్యంత బెస్ట్ ఆప్షన్ గా ఎంచుకోవచ్చని ఆటోమోబైల్ రంగంలో చర్చ సాగుతుంది. ఇవి 5 స్టార్ రేటింగ్ పొందినవే కాకుండా తక్కువ ధరకు లభించే బెస్ట్ మోడళ్లు. మరి ఈ కార్ల గురించి తెలుసుకోవాలనుకుంటున్నారా?

మారుతి సుజుకీ నుంచి చాలా మోడళ్లు ఇప్పటికే రోడ్లపై తిరుగుతున్నాయి. అయితే వాటిలో కొన్న కార్లపై దీపావళి సందర్భంగా ప్రత్యేక ఆఫర్లను కేటాయించారు. వీటిలో మారుతి సుజుకీ బ్రెజ్జా ఒకటి. 1.5 లీటర్ స్మార్ట్ హైబ్రిడ్ పెట్రోల్ ఇంజిన్ ను కలిగి ఉన్న %ాఖఎ% కాంపాక్ట్ కారు ఇది. పెట్రోల్ వేరియంట్ లో 19.1 కిలోమీటర్లు, సీఎన్ జీ వేరియంట్ లో 25.51 కిలో మీటర్ల మైలేజ్ ఇస్తుంది. గ్లోబల్ ఎన్ సీ ఏపీ దీనికి 5 స్టార్ రేటింగ్ ఇచచింది. అత్యంత అప్డేట్ ఫీచర్లతో కూడిన ఈ కారును రూ.8.29 లక్షలకే ఇవ్వనున్నారు.

## సౌతాఫ్రికాతో మ్యాచ్..

### 'బెస్ట్ ఫీల్డర్' మెడల్ రోహిత్ శర్మకే! ఎందుకంటే?



సౌతాఫ్రికాపై ఘన విజయం తర్వాత టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మకు ఫీల్డింగ్ కోచ్ టి.దిలీప్ ఊహించని సర్‌ప్రైజ్ ఇచ్చాడు. బెస్ట్ ఫీల్డర్ మెడల్ విజేతగా వినూత్న రీతిలో హిట్‌మ్యాన్ పేరును ప్రకటించాడు.

వన్డే వరల్డ్‌కప్-2023లో భాగంగా దిలీప్ కొత్త సంప్రదాయానికి తెరతీసిన విషయం తెలిసిందే. ఫీల్డ్‌లో అత్యుత్తమంగా రాణించిన ఆటగాళ్లలో ఒకరిని ఎంపిక చేసి.. మ్యాచ్ ముగిసిన అనంతరం మెడల్‌తో సత్కరిస్తూ వస్తున్నాడు. ఈ క్రమంలో ఈడెన్ గార్డెన్స్‌లో ఆదివారం నాటి మ్యాచ్ తర్వాత దిలీప్ బగ్గీ క్యామ్(కెమెరా)ను ఉపయోగించి విన్నర్‌ను అనౌన్స్ చేశాడు. అయితే, ఈసారి ఫీల్డర్‌కు కాకుండా ఫీల్డింగ్ సెట్ చేసిన కెప్టెన్‌కు మెడల్ ఇవ్వడం విశేషం. తొలుత డ్రెస్సింగ్‌రూంలో ఆటగాళ్లతో మాట్లాడిన దిలీప్.. సూర్యకుమార్ యాదవ్, కేఎల్ రాహుల్, రవీంద్ర జడేజాలపై ప్రశంసలు కురిపించాడు. సౌతాఫ్రికాతో మ్యాచ్‌లో అద్భుతంగా ఫీల్డింగ్ చేశారని కొనియాడాడు. అనంతరం క్రికెటర్లందరినీ మైదానంలోకి తీసుకువెళ్లిన దిలీప్.. విజేత దగ్గర బగ్గీ క్యామ్ ఆగుతుందని అందరిని ఒక్కచోట నిలబెట్టాడు.

ఈ క్రమంలో క్యామ్ రాహుల్, జడేజా, సూర్యల వైపు కదిలింది. అయితే, ఆఖర్లో రోహిత్ శర్మ వద్ద నిలిచిపోయింది. దీంతో యువ బ్యాటర్లు శుబ్‌మన్ గిల్, ఇషాన్ కిషన్ వచ్చి రోహిత్‌ను గట్టిగా హత్తుకుని సెలబ్రేట్ చేసుకున్నారు.

ఈ సందర్భంగా దిలీప్ మాట్లాడుతూ.. "జట్టులో ఉన్న ప్రతి ఒక్కరు మెడల్ అందుకునేందుకు అర్హులే అని నిరూపించుకునేందుకే ఇలాంటివి ఉపయోగపడతాయి. కేవలం క్యాచ్ అందుకున్న వాళ్లకు.. అద్భుతమైన ఫీల్డింగ్ విన్యాసం చేసిన వాళ్లకు మాత్రమే కాదు..

వాళ్లు అలా చురుగ్గా కదిలేలా.. సరైన చోట సరైన వ్యక్తిని నిలిపిన కెప్టెన్ పాత్ర కూడా కీలకం. ఈ మ్యాచ్‌లో రోహిత్ శర్మ అద్భుతమైన వ్యూహాలతో ఇంతటి ఘన విజయం అందించాడు. అందుకే ఈ మెడల్" అంటూ హర్షం వ్యక్తం చేశాడు.

కాగా గత మ్యాచ్‌లో మెడల్ అందుకున్న శ్రేయస్ అయ్యర్ ఈసారి రోహిత్ మెడలో మెడల్‌ను వేశాడు. ఇక సౌతాఫ్రికాను 83 పరుగులకే ఆలౌట్ చేసి టీమిండియా 243 పరుగుల భారీ తేడాతో విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇప్పటికే సెమీస్ చేరిన రోహిత్ సేన పాయింట్ల పట్టికలో తమ అగ్రస్థానాన్ని నిలుపుకొంది.

### ఆస్ట్రేలియాతో

## టీ20 సిరీస్..

### టీమిండియా కెప్టెన్‌గా యువ ఓపెనర్!



వన్డే ప్రపంచకప్-2023 ముగిసిన తర్వాత టీమిండియా స్వదేశంలో 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో ఆస్ట్రేలియాతో తలపడనుంది. ఈ సిరీస్ కోస??ం భారత జట్టును మరో రెండు మూడు రోజుల్లో ప్రకటించనున్నట్లు తెలుస్తోంది.అయితే ఈ సిరీస్‌కు సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, హార్దిక్ పాండ్యా, సూర్యకుమార్ యాదవ్‌కు విశ్రాంతి ఇవ్వనున్నట్లు సమాచారం.

ఈ క్రమంలో మహారాష్ట్ర ఆటగాడు, సీఎస్‌కే స్టార్ రుత్‌రాజ్ గైక్వాడ్ భారత జట్టు పగ్గాలు అప్పగించాలని బీసీసీఐ సెలక్షన్ కమిటీ భావిస్తున్నట్లు సమాచారం. రుత్‌రాజ్ కెప్టెన్‌గా ఇప్పటికే చైనా వేదికగా జరిగిన ఆసియాక్రీడల్లో భారత్‌కు గోల్డ్‌మెడల్ అందించాడు. అదే విధంగా ఈ జట్టులో యశస్వీ జైశ్వాల్, జితేష్ శర్మ, తిలక్ వర్మ వంటి యువ ఆటగాళ్లు ఉండనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.అంతేకాకుండా వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్‌ను కూడా ఎంపిక చేయనున్నట్లు సమాచారం. మరోవైపు దేశీవాళీ టోర్నీల్లో అదరగొడుతున్న అస్సాం ఆల్‌రౌండర్ రియాన్ పరాగ్‌ను పేరును కూడా సెలక్టర్లు పరిగణలోకి తీసుకోనున్నట్లు పలు రిపోర్ట్‌లు పేర్కొంటున్నాయి. కాగా ఈ సిరీస్ నవంబర్ 23 నుంచి డిసెంబర్ 5 వరకు జరగనుంది. నవంబర్ 23న ఇరు జట్ల మధ్య జరగనున్న తొలి టీ20తో ఈ సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్ కోసం క్రికెట్ ఆస్ట్రేలియా ఇప్పటికే తమ జట్టును ప్రకటించింది.ఆస్ట్రేలియాతో సిరీస్‌కు భారత జట్టు(అంచనా): యశస్వి జైస్వాల్, రుతురాజ్ గైక్వాడ్(కెప్టెన్), రాహుల్ త్రిపాఠి, తిలక్ వర్మ, సంజు శాంసన్, రింకు సింగ్, రియాన్ పరాగ్, జితేష్ శర్మ , శివమ్ దూబే, వాషింగ్టన్ సుందర్, జస్ప్రీత్ బుమ్రా , అర్ష్దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, రవి బిష్ణోయ్ , యుజ్వేంద్ర చాహల్

# నకిలీ వీడియోలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

## అమితాబ్ బచ్చన్

## రష్మిక నకిలీ వీడియో చక్కర్లు



పుష్ప' సినిమాతో జాతీయంగా పేరు సంపాదించిన రష్మిక మందన్న ఆ తరువాత పలు హిందీ సినిమాల్లో నటించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు 'యానిమల్' చంనితిఎజీశ్రీ అనే సినిమాలో రణబీర్ కపూర్ పక్కన చేస్తోంది, ఆ సినిమా డిసెంబర్ మొదటి వారంలో విడుదలకు సిద్ధంగా వుంది. రష్మిక మందన్న ఒక్కసారిగా ప్రాముఖ్యం చెంది 'నేషనల్ క్రష్' అనే పేరుతో కూడా పిలవబడుతూ ఉంటుంది. అయితే ఈమధ్య రష్మిక మందన్న వీడియో ఒకటి వైరల్ అయింది సాంఘీక మాధ్యమంలో. అందులో రష్మిక మందన్న ఒక నలుపు అవుట్ ఫిట్ లో లిఫ్ట్ లో వస్తున్నట్టుగా వున్న వీడియో బాగా వైరల్ అయింది. కానీ తరువాత తేలింది ఏంటంటే, అది నకిలీ వీడియో అని. బ్రిటిష్ కి చెందిన జర పటేల్ అనే ఆమె అదే అవుట్ ఫిట్ లో లిఫ్ట్ లోకి వెళ్లే వీడియో తన ఇన్స్టాగ్రామ్ లో అక్టోబర్ 9 న పోస్ట్ చేసుకుంది

. ఇంకేముంది ఇప్పుడు సాంకేతిక అంతా చేతిలో పనే కదా, వెంటనే కొందరు ఆ వీడియోలో జర పటేల్ మొహం తీసి, రష్మిక మొహం పెట్టేసారు. దానితో అందరూ అది రష్మిక మందన్న వీడియో అనుకున్నారు. తీరా చూస్తే అది నకిలీ అని అర్థం అయింది. మరి ఇలా నకిలీ వీడియోలు, ఫోటోలు సాంఘీక మాధ్యమంలో పెడుతూ ఉంటే దీనిని చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలి అని అభిషేక్ అనే జర్నలిస్ట్ ఈ రెండు వీడియోలను షేర్ చేసి పెడితే, దానికి బాలీవుడ్ లెజెండరీ సూపర్ స్టార్ అమితాబ్ బచ్చన్ తన సంఘీభావం తెలిపారు. ఇలాంటి వాటి మీద న్యాయపరమైన పోరాటం, అలాగే న్యాయపరంగా చర్యలు తీసుకోవాలని ఆ జర్నలిస్ట్ అంటే, అమితాబ్ బచ్చన్ దానికి సంఘీభావం తెలుపుతూ, ఈ రెండు వీడియోలు సమాచారాన్ని కూడా తన సాంఘీక మాధ్యమం ద్వారా రీ పోస్ట్ చేశారు.




# 'సలార్' సినిమా మళ్ళీ విడుదల వాయిదా?

గత కొన్ని రోజుల నుండి ప్రభాస్, ప్రశాంత్ నీల్ కాంబినేషన్ లో వస్తున్న 'సలార్' సినిమా మళ్ళీ విడుదల వాయిదా పడనున్నది అనే వార్తలు బాగా వైరల్ అవుతున్నాయి. ఈ సినిమా ఇంతకు ముందు చాలా సార్లు విడుదల వాయిదా వేస్తూ వచ్చారు, కానీ తప్పకుండా డిసెంబర్ 22 న విడుదల చేస్తాం అని కొన్ని వారాల క్రితం ప్రకటించారు. అయితే ఈ తేదీకి కూడా సినిమా రావటం లేదని, షా రుఖ్ ఖాన్ 'దంకి' చఆబీనిఎతి అదే రోజు విడుదల అవుతూ ఉండటంతో, ఆ సినిమా కోసమని 'సలార్' విడుదల వాయిదా వేస్తున్నట్టుగా వార్త వస్తోంది. అయితే విడుదల వాయిదా పడుతోంది అనే వార్త మీద చిత్ర దర్శకుడు, నిర్మాత స్పందించలేదు కానీ, ఈరోజు ఆ చిత్ర టీము ఒక ప్రకటన విడుదల చేసింది. అదేంటి అంటే కేరళ డిస్ట్రిబ్యూషన్ హక్కులు ఆ సినిమాలో నటించిన మలయాళ నటుడు పృథ్విరాజ్ సుకుమారన్ తీసుకున్నారు అని. అదే ప్రకటనలో ఈ సినిమా డిసెంబర్ 22న విడుదలవుతోంది అని చెప్పారు. దీనిని బట్టి 'సలార్' డిసెంబర్ 22న విడుదల అవుతున్నట్టుగా మరోసారి చిత్ర నిర్వాహకులు పునరుద్ఘాటించినట్టుగా ఈ అధికారిక ప్రకటన చెప్పకనే చెపుతోంది. అంటే షా రుఖ్ ఖాన్ తో, ప్రభాస్ డిసెంబర్ 22న పోటీ పాడటానికి నిశ్చయించుకున్నాడు అని అర్థం అవుతోంది. ఈ సినిమాలో శృతి హాసం కథానాయికగా నటిస్తోంది. మలయాళం నటుడు పృథ్విరాజ్ ప్రతినాయకుడిగా చేస్తుండగా, జగపతి బాబు , యా రెడ్డి ఇతర ముఖ్య పాత్రల్లో కనపడనున్నారు.

# హీటెక్కిస్తున్న సమంత ఫొటో



సమంత సినిమాలు చేస్తున్నా, చెయ్యకపోయినా ఎప్పుడూ సాంఘీక మాధ్యమంలో చురుకుగా ఉంటూ, తన అభిమానులతో తన కొత్త ఫోటోలను, తన సమాచారాన్ని పంచుకుంటూ ఉంటుంది. మయోసిటిస్ వ్యాధి సోకిన తరువాత సమంత విశ్రాంతి కోసం అమెరికా వెళ్ళింది, అక్కడ కొన్ని రోజులు విశ్రాంతి తీసుకున్న తరువాత మళ్ళీ ఇండియా వచ్చింది. ఆమె తన చివరి సినిమా 'ఖుషీ' ప్రచారాల్లో పాల్గొంది, ఇందులో విజయ్ దేవరకొండ కథానాయకుడు. ఆ తరువాత వెంటనే అమెరికా వెళ్ళింది, అక్కడ విశ్రాంతి తీసుకుంటూ పలు నగరాలను సందర్శించింది. అవన్నీ కూడా తన అభిమానులకు ఆమె తన ఇన్స్టాగ్రామ్‌లో ఫోటోస్ పోస్ట్ చేస్తూ వస్తోంది. అమెరికా నుండి ముంబై వచ్చి అక్కడ కొన్ని ఫోటోషూట్ చేసింది, అవన్నీ కూడా తన ఇన్స్టాగ్రామ్ లో పోస్ట్ చేసింది. ముంబై నుండి మళ్ళీ హైదరాబాదు వచ్చి, ఇక్కడ 'ది మార్వెల్' ఇంగ్లీష్ సినిమా కోసం ప్రచారంలో పాల్గొంది. ఈ ఇంగ్లీష్ సినిమా తెలుగులో కూడా విడుదలవుతోంది. అందుకని ఆ సినిమా ప్రచారానికి హైదరాబాదు వచ్చి ఇక్కడ ప్రచారంలో పాల్గొని తనకి మార్వెల్ సినిమాలు ఎంత ఇష్టమో కూడా చెప్పింది. ఈ సినిమా దీపావళి పండగ స్పెషల్ గా విడుదలవుతోంది. ఆ తరువాత ఒక వ్యాపార ప్రకటన కోసమని ఒక ఫోటోషూట్ చేసింది. ఈ పండగ సీజన్ బోల్డ్ అండ్ బ్యూటిఫుల్ లా ప్రకాశించాలి అనే వ్యాఖ్య వచ్చేట్టు ఒక రెండు వాక్యాలు కూడా పెట్టి ఈ ఫోటోలను షేర్ చేసింది సమంత. ఇందులో సమంత చాలా అందంగా, అసలు ఆమెకి వ్యాధి వున్నట్టే కనపడదు, ఆలా మెరిసిపోతూ కనపడుతోంది ఆ ఫోటోలో. ఆమె ఈ ఫోటోల్లో చాలా అందంగా వున్నా, ఇప్పుడిప్పుడు అయితే ఆమె మళ్ళీ సినిమాలు చేసేటట్టు మాత్రం కనిపించటం లేదు. ఎందుకంటే ఆమె సినిమా కథలు వినటం లేదు, ఎవరూ ఆమెని సినిమా కోసమని సంప్రదించలేదు అని కూడా తెలిసింది. ఎప్పుడు నుండి మళ్ళీ సినిమాలు చేస్తుంది అనేది ఆమె త్వరలో తన అభిమానులతో పంచుకుంటుంది అని మాత్రం తెలుస్తోంది.

# కమల్‌హాసన్, దిగ్గజ దర్శకుడు మణిరత్నం కాంబో సినిమాలో దుల్కర్ సల్మాన్

అగ్ర నటుడు కమల్‌హాసన్, దిగ్గజ దర్శకుడు మణిరత్నం కాంబినేషన్‌లో వచ్చిన 'నాయకుడు' 1987 చిత్రం ఓ క్లాసిక్‌గా నిలిచిన విషయం తెలిసిందే. ఇక దాదాపు 36 ఏండ్ల విరామం తర్వాత వీరిద్దరి కలయికలో ఓ సినిమా రాబోతుంది. ఐఈ234 వర్కింగ్ టైటిల్‌తో వస్తున్న ఈ సినిమా రీసెంట్‌గా లాంచ్ అయ్యింది. రాజ్‌కమల్ ఇంటర్నేషనల్, మద్రాస్ టాకీస్ పతాకాలపై కమల్‌హాసన్, మణిరత్నం, ఆర్.మహేంద్రన్, శివ అనంత్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఆస్కార్ అవార్డు గ్రహీత ఏ.ఆర్.రెహమాన్ సంగీతాన్నందిస్తున్నారు. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ సాలిడ్ అప్‌డేట్‌ను ఇచ్చారు. ఇప్పటికే స్టార్ హీరోయిన్ త్రిష ఈ మూవీ కాస్ట్‌లో భాగం అవగా.. తాజాగా మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్ కూడా చేరారు.

# సారా అలీఖాన్ మెరుపులకు ఫిదా అవ్వాల్సిందే

బీటౌన్‌లో ఉన్న సూపర్ హాట్ స్టార్‌కిడ్స్‌లో టాప్‌లో ఉంటుంది సారా అలీఖాన్. సైఫ్ అలీఖాన్ కూతురిగా కేదార్‌నాథ్ సినిమాతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన ఈ భామ తనకంటూ స్పెషల్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది. నెట్టింట సారా బేబికున్న క్రేజ్ గురించి ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. సారా అలీఖాన్ నెట్టింట ఒక్క పోస్ట్ పెట్టిందంటే చాలు.. లైకులు, కామెంట్ల వర్షం కురుస్తుంది. మనీష్ మల్హోత్రా ఇంట ఏర్పాటు చేసిన దీపావళి వేడుకలకు సారా అలీఖాన్ హాజరైంది. పింక్ అండ్ సిల్వర్ లెహంగా చోలీలో మెరిసిపోతూ.. కెమెరాకు ఫోజులిచ్చింది. హంసలా హొయలుపోతూ.. క్యూట్ క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్‌తో కెమెరాలన్నీ తనవైపు తిప్పేసుకుంది సారా అలీఖాన్ . ఈ భామ మెస్మరైజింగ్ మెరుపులు చూస్తే దీపావళి రావాల్సిన టైం కంటే ముందే వచ్చిందా.. అన్నట్టుగా అనిపిస్తుందంటున్నారు నెటిజన్లు. లెజెండరీ నటి మాధురీదక్షిత్ కూడా ఈ వేడుకల్లో సందడి చేసింది. ఓ వైపు నల్ల చీరలో మాధురీదక్షిత్.. మరోవైపు పింక్ డ్రెస్‌లో సారా అలీఖాన్.. చూసేందుకు రెడీ కండ్లు చాలవా అన్నట్టుగా ఉన్న వీడియోలు నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. ప్రస్తుతం సారా అలీఖాన్ చేతిలో నాలుగు సినిమాలుండగా.. వీటిలో ఒకటి పోస్ట్ ప్రొడక్షన్ దశలో.. మూడు చిత్రీకరణ దశలో ఉన్నాయి.

